


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 14-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 239 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సభాగౌరవాన్ని కాపాడుకోవాలి

- దేశంలోనే ట్రెండ్‌సెట్టర్‌గా నిలవాలి
- అధికార, ప్రతిపక్ష సభ్యులకు కృతజ్ఞతలు
- సమయాన్ని దుర్వినియోగం చేయొద్దు
- సభ నిర్వహణకు రోజుకు రూ.6లక్షలు ఖర్చవుతుంది
- ఏపీ సభాపతి తమ్మినేని సీతారామ్



అమరావతి: స్పీకర్ ఎన్నికకు సంబంధించి బుధవారం ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. గురువారం ఉదయం సభ ప్రారంభమైన తర్వాత ప్రొటెం స్పీకర్ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సభాపతి ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. సభాపతి పదవికి తమ్మినేని ఒక్కరే నామినేషన్ దాఖలు చేసినందున ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రొటెం స్పీకర్ ప్రకటించారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, తెదేపా ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు తదితరులు తమ్మినేనిని సభాపతి స్థానం వరకూ తోడ్కొని వెళ్లగా.. ఆయన సభాపతి స్థానంలో ఆసీనులయ్యారు. శాసనసభలో గతంలో పెద్దలు విశిష్ట సంప్రదాయాలు నెలకొల్పారని.. వాటిని కొనసాగించాల్సిన అవసరముందని ఆంధ్రప్రదేశ్ సభాపతి తమ్మినేని సీతారామ్ అన్నారు. సభాపతిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధికార, ప్రతిపక్ష సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మూడు సార్లు మంత్రిగా, ఆరుసార్లు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తించానని.. ఈ సభే తనకు అనుభవాన్ని ఇచ్చిందన్నారు. స్పీకర్ ఎన్నికపై ధన్యవాదాల అంశంపై చర్చ అనంతరం తమ్మినేని మాట్లాడారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దని సభ్యులకు సూచించారు. సభాగౌరవాన్ని కాపాడుకోవాలని.. దీనికి అధికార, ప్రతిపక్ష సభ్యులు సహకరించాలన్నారు.

**దేశంలోనే ట్రెండ్‌సెట్టర్‌గా నిలవాలి..**

ప్రజ సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి తరువాయి 2లో..

## ఎపీలో రెండో రోజు
# శాసనసభా సమయ(ర)ం
## జగన్, చంద్రబాబు మధ్య మాటల యుద్ధం
## ఎమ్మెల్యేల ఫిరాయింపులపై పరస్పర విమర్శలు

- జగన్ ఇలా మాట్లాడడం సరికాదు
- ప్రజల తీర్పుగౌరవించాలి .. ప్రతిపక్షం మాకు కొత్తేమీ కాదు
- వైఎస్ పార్టీ మారలేదా?
- తండ్రి వారసులమని తప్పు ఒప్పుకోండి
- తెదేపా అధినేత చంద్రబాబు



అమరావతి: జగన్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందించారు. తొలి ప్రసంగంలోనే జగన్ ఇలా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. సీఎం ప్రసంగం ప్రతిపక్షాన్ని కించపరిచేలా ఉంది. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలి. 1978లో రెడ్డి కాంగ్రెస్ నుంచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యే అయినప్పుడు పార్టీ మారలేదా? గెలిచిన నాలుగు రోజుల్లోనే పార్టీ మారారు. అప్పట్లో బాట్టం శ్రీరామ్మూర్తి మీకంటే ఎక్కువ ఘాటుగా విమర్శించారు. ఆ చరిత్రను ఒకసారి చూసుకోండి. తండ్రికి వారసులుగా చెప్పుకుంటున్న వారు ఈ విషయం గుర్తు పెట్టుకోవాలి. మీ తండ్రి చేసింది తప్పని ఒప్పుకోవాలి. అధికార పక్షం సంప్రదాయాలు పాటించకపోయినా మేము పాటిస్తాం. సభాపతిగా తమ్మినేని పేరు ప్రకటించగానే ప్రొటెం స్పీకర్ మమ్మల్ని కూడా అడుగుతారని భావించా. ప్రతిపక్ష నేతను ఆహ్వానిస్తే బాగుండేది. గతంలో తరువాయి 2లో..

- ఎమ్మెల్యేలు, ఎంపీలను ప్రలోభపెట్టి నెగ్గాలనుకున్నారు
- దేవుడే తీర్పు చెప్పాడు
- ప్రజలు గూబ గుయ్యి.. మనిపించారు
- ఇప్పుడు ప్రతిపక్షంలో కూర్చున్నారు
- సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



అమరావతి: ఏపీ శాసనసభ సమావేశాలు ప్రారంభమైన రెండో రోజే అధికార, ప్రతిపక్ష సభ్యులు మధ్య మాటల యుద్ధం కొనసాగింది. నూతన సభాపతికి ధన్యవాదాలు తెలిపే అంశంపై చర్చ సందర్భంగా ఇరుపక్షాలు వ్యక్తిగత దూషణలకు దిగాయి. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సీఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు పరస్పరం విమర్శలు చేసుకోవడంతో సభలో వేడి పెరిగింది. 23 మంది వైకాపా ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేసి వారిలో నలుగురిని మంత్రులను చేశారని సీఎం జగన్ ఘాటుగా విమర్శించారు. ముగ్గురు ఎంపీలను ప్రలోభాలు పెట్టి తీసుకున్నారు. చివరికి ఏం జరిగింది. ప్రజలు గూబ గుయ్యి.. అనేట్టు కొట్టారు. అన్యాయం చేసిన వాళ్లకు.. అదే 23 మంది ఎమ్మెల్యేలు, అదే ముగ్గురు ఎంపీలు గెలిచారు. అది కూడా 23వ తేదీనే తీర్పు ఇచ్చారు. దేవుడు తీర్పు ఇచ్చాడు. నేను కూడా చంద్రబాబు మాదిరిగా తరువాయి 2లో..



## పాకిస్థాన్‌తో చర్చల పునరుద్ధరణపై మోదీ స్పష్టీకరణ

బిష్‌కెక్ (కిర్గిజ్‌స్థాన్) : షాంఘై సహకార సంఘం (ఎస్‌సీఓ) సదస్సు నేపథ్యంలో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో చర్చల పునరుద్ధరణ గురించి మాట్లాడారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం ముప్పు ఎదురవుతోందని, ఆ దేశం ఉగ్రవాదంపై గట్టి చర్యలు తీసుకున్న తర్వాత మాత్రమే ఇరు దేశాల మధ్య చర్చల పునరుద్ధరణ జరుగుతుందని చెప్పారు. చర్చల పునరుద్ధరణకు తగిన వాతావరణాన్ని ఏర్పరచడం కోసం పాకిస్థాన్ ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నట్లు మోదీ చెప్పారు.

మోదీ, జిన్‌పింగ్ చర్చల అనంతరం భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విజయ్ గోఖలే విలేకర్లతో మాట్లాడుతూ ఇరువురు నేతల మధ్య చర్చల్లో పాకిస్థాన్ అంశం ప్రస్తావనకు వచ్చిందన్నారు. పాకిస్థాన్ విషయంలో భారత దేశం వైఖరి నిలకడగా తరువాయి 2లో..







## త్వరలో ఏపీలో 25 జిల్లాలు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం 13 జిల్లాలు ఉన్నాయి.. త్వరలో 25 జిల్లాలు కాబోతున్నాయని వైఎస్సార్‌సీపీ రాజ్యసభ ఎంపీ వి.విజయసాయి రెడ్డి తెలిపారు. గురువారం వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమీక్షా సమావేశంలో విజయసాయి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాదయాత్ర సమయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చాలా హామీలు ఇచ్చారు.. వాటిని నేరవేర్చేందుకు చాలా కృషి చేస్తున్నారని చెప్పారు. పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని మాటిచ్చారు.. ఆ దిశగా ఆలోచనలు జరుగుతున్నాయని వివరించారు. వాలంటీర్ల తరువాయి 2లో..

## ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ద్వివేదీ బదిలీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృష్ణ ద్వివేది బదిలీ అయ్యారు. ద్వివేదీ స్థానంలో కె. విజయానంద్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని సీఈసీ అదేశాలు జారీ చేసింది. అయితే ద్వివేదికి తదుపరి పోస్టింగ్ ఎక్కడిస్తున్నారు..? ఏ హోదాలో ఇస్తున్నారన్నది ఇంకా తెలియరాలేదు.

కాగా.. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధానాధికారిగా గోపాలకృష్ణ ద్వివేదిని ఈ ఏడాది జనవరిలో ఎన్నికల కమిషన్ నియమించింది. ఈయన 1993 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి.



# మూడు గ్రామాల్లో గ్రామ సభలు



సాలికమల్లవరం గ్రామ సభలో మాట్లాడుతున్న ఇంచార్జ్ ఎంపీడీవో

గొలుగొండ : మండలంలో గురువారం సాలిక మల్లవరం, గొలుగొండ, ఏటిగైరంపేట తదితర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. సాలికమల్లవరం గ్రామంలో గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలపై, పోలింగ్ బూతుల పై ఇంచార్జ్ ఎంపిడిఒ రవికుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే ఓట్లు జాబితాలు కులాల వారిగా గణాంకములు తయారు చేసి కార్యాలయంలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారిని బోలెం అశ్విని, గ్రామ కార్యదర్శులు రఘురాం, గౌరిలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చట్ట సభలపై నమ్మకం పెంచుతాం

అమరావతి: ఏపీ శాసనసభ సభాపతిగా నియమితులైన తమ్మినేని సీతారామ్‌కు ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా సభలో సీఎం మాట్లాడుతూ.. సౌమ్యుడైన తమ్మినేని శాసనసభకు ఆరుసార్లు ఎన్నికై మంచిపేరు తెచ్చుకున్నారు. చట్టసభలపై మళ్లీ నమ్మకం కలిగించాలనే సీతారామ్‌ను ఎంచుకున్నాం. వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ఆలోచించి స్పీకర్ ఎంపికపై నిర్ణయం తీసుకున్నాం.

ఇదే శాసనసభలో విలువలు లేని రాజకీయాలు చూశాం. ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడనీయని సందర్భాలు చూశాం. పార్టీ కండువాలు మార్చించి మంత్రిపదవులు ఇచ్చిన వైనాన్ని చూశాం. పార్టీ ఫిరాయింపుల నిషేధ చట్టాన్ని తుంగలోకి తొక్కి సభ ప్రతిష్ఠను ఎలా దిగజార్చారో చూశాం. చివరకు స్పీకర్‌పై అవిశ్వాసానికి ఉన్న నిబంధనను అప్పటికప్పుడు మార్చడం చూశాం. నేను కూడా అలాంటి అన్యాయమైన సంప్రదాయం పాటిస్తే మంచి ఎక్కడా బతకదు. ఇన్ని విషయాలు ఆలోచించాకే నేను ఎలా ఉండాలన్న మీమాంస కలిగింది. నేను కూడా అలాంటి అన్యాయమైన సంప్రదాయం పాటిస్తే మంచి ఎక్కడా బతకదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని గుణాలు సీతారామ్‌లో సంపూర్ణంగా ఉన్నాయని నమ్ముతున్నా. పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలని అడిగితే పట్టించుకోలేదు. అనర్హత వేటు వేయని ప్రభుత్వంపై ప్రజలే అనర్హత వేటు వేశారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన పార్టీకి అక్షరాలా 23 సీట్లే వచ్చాయి. ముగ్గురు ఎంపీలను కొనుగోలు చేస్తే అక్షరాలా మూడే మిగిలాయి. దేవుడు ఎంత గొప్పగా స్క్రిప్టు రాస్తాడో దీన్ని బట్టి అర్థమైంది. అన్యాయం చేస్తే శిక్ష ఎలా ఉంటుందో దేవుడు చూపించారు. అవినీతి రహిత పాలన కోసమే మా ప్రభుత్వం కృషి చేస్తోంది. బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదు... బ్యాక్ బోన్‌గా మారుస్తామని చెప్పాం. అందుకే మంత్రి మండలిలో 60శాతం వారికే అవకాశం ఇచ్చాము. ఉప ముఖ్యమంత్రులుగానూ బీసీలనే నియమించాం. దేశానికే ఆదర్శం కావాలని కోరుకుంటూ తమ్మినేనికి అభినందనలు. తెదేపాలో కొంతమందిని లాక్కుందామని నాకు చాలామంది చెప్పారు. తెలుగుదేశానికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేద్దామని అడిగారు. అలా చేస్తే వాళ్లకు, మాకు తేడా ఏం ఉంటుంది. పార్టీ మారాలనుకుంటే తప్పనిసరిగా ఆ పదవికి రాజీనామా చేసి రావాల్సిందేనని సీఎం స్పష్టంచేశారు




విశాఖ వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ చేతుల మీదుగా ఏపి.4 టివి ఛానల్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఛానల్ భవిష్యత్‌లో చాలా బాగుంటుంది అని అభినం దించారు. ఈ ఛానల్ ద్వారా ప్రజలకు మంచి జరగాలని ప్రజల సమస్యలు తెలుసుకోవాలని కోరడమైనది. ఈ సంస్థ ఎండి.సతీష్, డైరక్టర్ కాడ్ల అప్పలరాజు, డి.శివశంకరరావు, కె.నూకరాజు, హరి, మౌనిక, పి.శ్రీను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సాయి కరుణా క్రియేషన్స్ వారి 'అంతిమ కోరిక' అను లఘు చిత్రము చినగదిలి సాయిబాబా కోవెల నందు మల్లాది విజయ్ క్లాప్ కొట్టగా ప్రారంభ కార్యక్రమం జరిగినది. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం జి.వి.త్రినాథ్, నిర్మాత జి.సరోజ, ప్రొడక్షన్ మేనేజర్స్ మోడీ భాస్కర్, శ్రావణ్‌కుమార్, నటీనటులు రాజీవ్, కోరుకొండ రంగారావు, భాస్కరాచారి, ప్రవీణ్, సూర్యనారాయణ, కిరణ్మయి, విద్య జోషిత, దేవి మొదలగువారు నటిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభ కార్యక్రమంనకు జయశీలరావు, కొణతాల రాజు, సన్‌మూర్తి, రుద్రప్రసాద్, తిలక్ పట్నాయిక్, గణపతి తదితరులు హాజరయ్యారు.

# అప్పన్న అన్నప్రసాదానికి లక్ష విరాళం

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారికి హైదరాబాద్ శ్రీనివాసనగర్ ప్రాంతానికి చెందిన సుభద్ర చారిటబుల్ ట్రస్ట్ వారు మున్నికృష్ణ పాపగరి 1లక్ష రూపాయలను స్వామివారి అన్నప్రసాదానికి అందజేశారు. ఈ చెక్ ను అప్పన్న ధర్శనం అనంతరం ఆలయ ఏ ఈ ఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ పులిరాము గారికి అందజేయటం జరిగింది



## వై.బి.అగ్రహారంలో

# విత్తనశుద్ధి కార్యక్రమం



విత్తనశుద్ధిపై అవగాహన కలిగిస్తున్న దృశ్యం

నాతవరం : నాతవరం మండలం విబి.అగ్రహారంలో ఆత్మ ఆధ్వర్యంలో వంద శాతం విత్తన శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆత్మ స్కీమ్‌లో భాగంగా విబి.అగ్రహారంలో 100 ఎకరాలకు విత్తనశుద్ధి నిమిత్తం సూడోమోనస్ 100 శాతం సబ్సిడితో నారుమడి వేసుకునే సమయానికి పంపిణీ చేయడం జరుగుతుందని ఆత్మ బిటిఎం సౌజన్యవాణి, ఆత్మీ ఏటిఎంలు సత్యం, సాధనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జీవ ఎరువులు పిఎస్‌డి అజోస్పైరల్లం కూడా 100 శాతం సబ్సిడిపై ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒక ఎకరాకు 250 గ్రాముల సూడోమోనస్ మందును కలుపుకొని తిరపెట్టాక 24 గంటల తర్వాత నారుమడి వేసుకోవాలని రైతులకు ఎలా చేసుకోవాలో చేసి చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇఒ కళావతి, వైబి.అగ్రహారం రైతులు పాల్గొన్నారు.

## బాలలందరిని చక్కగా చదివించాలి

### పరిపాలనాధికారి శివరాజ్ మీనా

యానాం : బాలలందరిని చక్కగా చదివించాలని, బాలలను ఎవ్వరూ పనిలో పెట్టరాదని యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నిక్ సొసైటీ, ఛైల్డ్‌లైన్ యానాం వారి ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ పరిపాలనాధికారి మీనా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టినట్లు అయితే వారిని బాలకార్మిక చట్టం ప్రకారం శిక్ష వుంటుందన్నారు. అనంతరం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ నరేంద్రవర్మ, లీలా రమణి, తూనికల కొలతల ఆఫీసర్ జైచంద్ర, ఛైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ ఎన్.ప్రియాంక, ఛైల్డ్ లైన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గిరియాపేటలో యానాం శివారు గిరియంపేట గ్రామంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా హాజరయ్యారు. అనంతరం జరిగిన సదస్సులో వారు మాట్లాడారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

## డంపింగ్‌యార్డు నుంచి దట్టమైన పొగ

### ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

యానాం : కనకాలపేట రహదారిలో ఉన్న డంపింగ్‌యార్డు నుంచి దట్టమైన పొగలు రావడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. డంపింగ్‌యార్డు నుంచి మంటలతో పాటు దట్టమైన పొగ రావడంతో అటుగా వెళ్ళే వాహనదారులు, కనకాలపేట గ్రామస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. యానాం నియోజకవర్గ పరిధిలోని చెత్త తదితర వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది ట్రాక్టర్ల ద్వారా సేకరించి కనకాలపేట ఫ్లడ్‌బ్యాంక్ రోడ్డులోని డంపింగ్‌యార్డుకు తరలిస్తుంటారు. గత కొన్ని రోజులుగా మంటలు రావడంతో పొగ విపరీతంగా వస్తుంది. అటుగా ప్రయాణించేందుకే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంఘటనా ప్రాంతాన్ని యానాం మున్సిపల్ కమిషనర్‌తో పాటు అగ్నిమాపక సిబ్బంది పరిశీలించి మంటలను నీటితో అదుపు చేశారు. దీంతో కొంత పొగ బాధ తప్పినట్లయింది. ఇకనైనా అధికారులు స్పందించి పొగ బారిన పడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఓటరు కార్డుల్లో తప్పులను సరిచేయండి



పరవాడ : పరవాడమండలము రావాడ పంచాయితీపరిదిలో మంగళవారము గ్రామసభనిర్వహించారు.ఈగ్రామసభలో జిల్లా తెలుగుయువతఅర్గనైజింగ్ కార్యదర్శి మాట్లడుతూ రావాడ పంచాయితీ పరిదిలో పన్నెండు వార్డులు ఉన్నాయనీ,ఈవార్డుల్లో ఉన్న ఒటర్ పేర్లు తప్పులు పడ్డాయినీ అవిసరిచే డబల్ ఎంట్రీ ఉన్న ఒటర్లును సరిచేయాలనీ అన్నారు.డబుల్ ఎంట్రీఒటర్లును తొలిగించాలనీ అన్నారు.ఒసి లుగాఉన్నఒటర్లును బిసిలుగా గుర్తించాలనీ అన్నారు. గ్రామాల వారిగావున్న ఒటర్లును వార్డులువారిగా విభజనచేయాలనీ, ఒటు ఒక్కరిది పోటో మరోక్కరిది ఉన్నవారిని తోలగించాలనీ ఎలక్షన్ అఫీసర్ లక్ష్మిరావుకి వినతి పత్రం అందజేసారు.

ఈకార్యక్రమంలో మోటూరు సన్యాశినాయుడు, ఎస్, జోగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## శాసనసభా సమయ(ర)ం: జగన్

ఆలోచించి ఉంటే ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా దక్కేది కాదు. నాతో ఎంతమంది టచ్‌లో ఉన్నారో చెప్పాలా..? నేను ఏ విధంగా విలువలు పాటించానో అందరికీ తెలుసు. నేను కూడా ప్రలోభ పెడితే ఎంతమంది మిగులుతారో చూస్తాను. ఈ అన్యాయమైన సంప్రదాయానికి స్వస్తి పలకాలి, అసెంబ్లీలో మంచి సంప్రదాయం రావాలి అని జగన్ అన్నారు. అంతకు ముందు అంబటి రాంబాబు, శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు సభా సంప్రదాయాలను గౌరవించడం లేదని విమర్శించారు. కొత్తగా ఎన్నికైన సభాపతిని ఆ స్థానంలో కూర్చోబెట్టేందుకు కూడా చంద్రబాబు రాలేదని, ఇదెక్కడి సంప్రదాయమని వ్యాఖ్యానించారు.

## శాసనసభా సమయ(ర)ం: చంద్రబాబు

స్పీకర్‌ను ఎంపిక చేశాక మంత్రులను జగన్ వద్దకు పంపించి నామినేషన్లు వేయించా. కోడెల అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వాళ్లు కూడా సంతకాలు చేశారు. స్పీకర్ ఎన్నికపై కనీసం ఒక్కమాట అయినా చెబుతారని ఎదురుచూశా అని చంద్రబాబు వివరించారు.

## సభాగౌరవాన్ని కాపాడుకోవాలి



కృషి చేయాలని సభాపతి కోరారు. వ్యవస్థల పట్ల ప్రజలకు నమ్మకం లేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందన్నారు. శాసనసభ నిర్ణయాలను న్యాయస్థానాలు సమీక్షించాల్సిన పరిస్థితి ఏనాడూ రాకూడదని కోరుకుంటున్నానని చెప్పారు. సభ్యులంతా మంచి శాసనసభ వ్యవస్థ నిర్మాణానికి కృషి చేయాలని.. దేశంలోనే ట్రెండ్ సెట్టర్‌గా ఈ సభ నిలవాలని సభాపతి ఆకాంక్షించారు. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనిస్తూనే ఉంటారన్నారు. ఎన్ని చెప్పినా వింటారని.. కానీ, అంతిమంగా వారు చేయాలనుకున్నదే చేస్తారని వ్యాఖ్యానించారు. నైతిక విలువల్ని కాపాడుకుంటూ అవినీతి రహిత పాలన అందించేందుకు సభ్యులంతా కృషి చేయాలని ఆయన సూచించారు.

సభా సమయాన్ని దుర్వినియోగం చేయొద్దు



నిరక్ష్యరాస్యత, వలసల నివారణపై చర్చలు సాగిద్దామని తమ్మినేని చెప్పారు. శాస్త్ర సాంకేతిక సాయంతో మనిషి చంద్ర మండలంలోకి వెళ్తున్న ఈ రోజుల్లోనూ శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ రోగులను రక్షించుకోలేని పరిస్థితి ఉందని.. దీనిపై ప్రభుత్వాలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ నిర్వహణకు రోజుకు రూ.6లక్షలు ఖర్చవుతుందని.. అందుకే సభ సమయాన్ని దుర్వినియోగం చేయొద్దని సభాపతి సూచించారు. సభలో అర్థవంతమైన చర్చలు జరిగేలా సహకరించాలన్నారు. త్వరలో సభ్యులందరికీ నిష్ణాతులతో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తమ్మినేని వెల్లడించారు. సభాపతి ప్రసంగం అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది.

## త్వరలో ఏపీలో 25 జిల్లాలు

నియామకం గురించి ఆలోచన చేశాం.. ప్రజలకు సేవ చేస్తున్నామన్న భావనతో ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ప్రజలకు అవినీతి రహిత పాలన అందించి తిరిగి 2024లో అధికారంలోకి రావాలని కార్యకర్తలకు హితబోధ చేశారు. గ్రామ వాలంటీర్లుగా చేయాలకునేవారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ సెక్రటేరియట్ నిర్మాణం జరుగుతోందని, ఇందులో కూడా ఉద్యోగాలు ఉంటాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని ఉపదేశించారు. ఇందుకోసం ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చే ఆలోచన చేస్తున్నామని చెప్పారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఇటీవల కాలంలో తగ్గిపోయాయని అందరూ అభిప్రాయపడుతున్నారు.. అయితే, కేంద్ర కార్యాలయం హైదరాబాద్ నుంచి అమరావతికి తరలిస్తున్నాం.. కొత్త కార్యాలయం ఏర్పాటు జరుగుతోంది.. త్వరలోనే పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం సేవ చేసే వారందరికీ సముచిత స్థానం దక్కుతుందని మీకు మాటిస్తున్నానని తెలిపారు. పార్టీ కార్యాలయంలో శని, ఆది వారాలలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌తో చర్చల పునరుద్ధరణపై మోదీ స్పష్టీకరణ

ఉందని మోదీ చెప్పారన్నారు. తాను పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరచుకోవడానికి కృషి చేశానని, అయితే ఆ కృషిని పక్కదోవపట్టిందని మోదీ చెప్పారన్నారు. ఉగ్రవాద రహిత వాతావరణాన్ని పాకిస్థాన్ ఏర్పరచాలని, ప్రస్తుతం అది జరుగుతున్నట్లు కనిపించడం లేదని, చర్చల పునరుద్ధరణకు పాకిస్థాన్ గట్టి చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నామని మోదీ చెప్పినట్లు గోఖలే తెలిపారు. పాకిస్థాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్ కూడా ఎస్‌సీఓ సమావేశానికి హాజరయ్యారు. ఆయన కూడా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో చర్చలు జరుపుతారు. ఇటీవల ఇమ్రాన్ ఖాన్ భారత ప్రధాని మోదీకి రాసిన రెండు లేఖలలో కశ్మీరు సహా అన్ని అంశాలపైనా చర్చలను పునరుద్ధరించాలని కోరారు. దీనిపై మోదీ స్పందిస్తూ ఈ ప్రాంతంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలంటే హింస, ఉగ్రవాదం లేనటువంటి వాతావరణం, నమ్మకం చాలా ముఖ్యమని తెలిపారు.

చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌తో మోదీ భేటీ

కిర్గిజిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడానికి వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీ.. గురువారం చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్‌తో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సత్సంబంధాల బలోపేతంపై వారు చర్చించారు. భారత ప్రధానిగా మోదీ రెండో సారి ఎన్నికైన తర్వాత ఇరు నేతల మధ్య తొలిసారి జరిగిన సమావేశం ఇది. చైనాతో స్నేహం మరింత బలపడుతోంది. ఎస్‌సీఓ సదస్సు సందర్భంగా మోదీ ఇక్కడ తన తొలి సమావేశాన్ని చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్‌తో జరిపారు. ద్వైపాక్షిక బంధం మరింత బలపడే దిశగా ఇరు నేతలు చర్చలు జరిపారు అని ప్రధానమంత్రి కార్యాలయం ట్విటర్‌లో పేర్కొంది.

కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవలంబిస్తున్న వాణిజ్య విధానాలు, టారిఫ్‌లను ఓ ఆయుధంగా వినియోగిస్తుండడం పట్ల వ్యతిరేకత తెలుపుతూ తమ అధ్యక్షుడు జిన్ పింగ్ ఈ దేశాలను ఏకం చేసే అవకాశం ఉందని చైనా ఇటీవల హింట్ ఇచ్చింది. ఆ ఇరు దేశాల మధ్య ఇటీవల వాణిజ్య యుద్ధం మరింత ముదిరిన విషయం తెలిసిందే. ఎస్‌సీఓలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ గురువారం బిష్కెక్ చేరుకున్నారు. ఈ సందర్భంగా పలు దేశాల అగ్రనేతలతో ఆయన బేటీ అవుతారు. ఎస్‌సీఓలో భారత్, పాకిస్థాన్ 2017లో సభ్యత్వాలను పొందాయి.

# గృహ బీమాపై పన్ను ఉపశమనం?



న్యూఢిల్లీ : సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునేవారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ త్వరలో ప్రవేశపెట్టబోతున్న బడ్జెట్లో గృహ బీమాపై పన్నులో ఉపశమనం కల్పించబోతున్నట్లు సమాచారం. 2019-2020 బడ్జెట్ రూపకల్పన కోసం నిర్మల సీతారామన్ వివిధ వర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ క్రమంలో బీమా కంపెనీలు ఓ సూచన చేసినట్లు తెలుస్తోంది. గృహ బీమా పన్నులో రాయితీ కానీ, పూర్తి ఉపశమనం కానీ ప్రకటించాలని ఈ కంపెనీలు కోరినట్లు తెలుస్తోంది. గృహ బీమా తీసుకున్న గృహ కొనుగోలుదారులకు ఆదాయపు పన్నులో ఉపశమనం కల్పించే అవకాశాలు కనిపిస్తున్నాయని బీమా కంపెనీల ప్రతినిథులు చెప్తున్నారు.

నిర్మల సీతారామన్ 2019-2020 బడ్జెట్‌ను వచ్చే నెల 5న లోక్‌సభకు సమర్పిస్తారు. పార్లమెంటు సమావేశాలు ఈ నెల 17 నుంచి వచ్చే నెల 26 వరకు జరుగుతాయి.

# ఆర్టీసీ బలోపేతానికి ఉద్యోగులందరూ కృషి చేయాలి



విశాఖ సిటీ: ఆర్టీసీ బలోపేతానికి, ఆర్థికాభివృద్ధికి ఆర్టీసీ ఉద్యోగులందరూ కృషి చేయాలని ఆర్టీసీ ఈడీ పీ. కృష్ణమోహన్, విశాఖ ఆర్టీసీ ఆర్ఎం యేసు దానంలు పిలుపునిచ్చారు. గురువారం మద్దిలపాలెం బస్ డిపోను సందర్శించిన ఈ డి కృష్ణమోహన్, ఆర్ఎం యేసు దానంలు ఉద్యోగులతో ఆర్టీసీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కొంతసేపు చర్చించారు. సంస్థ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని ఉద్యోగులకు సూచించారు. సంస్థను లాభాల బాటలో నడిపినప్పుడే ప్రతి ఒక్కరికి మనుగడ ఉంటుందని హితవు పలికారు. మద్దిలపాలెం సిటీ డిపో మేనేజర్ ఎన్. అరుణకుమారి మాట్లాడుతూ ఉద్యోగులు అదరూ ఐక్యతతో పనిచేసి సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఉద్యోగరీత్యా ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని ఉద్యోగులకు ఆమె సూచించారు.

అనంతరం ఈ డి కృష్ణమోహన్, ఆర్ ఎం ఏసు దానంలు డిపో ను పరిశీలించారు. డిపో లో ఉన్న అంశాలను డిపో మేనేజర్ అరుణకుమారి వారికి కూలంకషంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డిపో ఉద్యోగులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 16న కళాసంఘాల ప్రత్యక్ష ఎన్నికలు

విశాఖ సిటీః గానం, సంగీతం, సాహిత్యం, నృత్యం, నాటకం, చిత్రలేఖనం, మిమిక్రీ, మ్యూజిక్ తదితర అంశాలకు చెందిన కళాసంఘాలతో పదేళ్ల క్రితం ఆవిర్భవించిన విశాఖ కళా సంఘాల సంక్షేమ సంఘం (వికసం) పాలకవర్గానికి ఈ నెల 16న ప్రత్యక్షంగా ఎన్నికలు (ప్రజాస్వామ్య పద్ధతి) జరగనున్నాయని వికసం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు.

గతంలో వందకుపైగా కళాసంస్థలతో ఉన్న ఈ వికసంలో కొత్తగా స్థాపించబడిన సంస్థలు కూడా చేరాలన్నారు. 16న ఉదయం 10 గంటలకు వైశాఖి జల ఉద్యానవనంలో జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికైనా, ఓటు వేయడానికైనా వికసంలో సభ్యులై ఉండాలన్నారు.

ప్రతి సంఘంలోనూ అధ్యక్ష కార్యదర్శులకు ఓటు హక్కు ఉంటుందని చెన్నా తిరుమలరావు తెలిపారు. ఆసక్తిగల కళాసంఘాల ప్రతినిధులు ఈ నెల 14వ తేదీలోపు వివరాలు అందజేయవలసి ఉన్నదన్నారు.

మరిన్ని వివరాలకు 9948445267 సెల్ నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

# ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు

కోటవురట్లః మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో కులాల వారీగా ప్రదర్శించిన ఓటర్ల జాబితాలకు సంబంధించి ఆరు అభ్యంతరాలు వచ్చాయి. రామచంద్రపురం, పందూరు, గొట్టివాడ, తంగేడు, లింగాపురం, చౌడువాడ, కె.వెంకటాపురం, పాములవాక, బోడపాలెం గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ మేరకు గొట్టివాడలో కులాల విభజనలో మార్పులు చేయాలంటూ మూడు అభ్యంతరాలు రాగా లింగాపురంలో కులాల మార్పునకు ముగ్గురు దరఖాస్తు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# కులం పేరుతో దూషించారని ఫిర్యాదు

యలమంచిలి రూరల్‌: యలమంచిలి ఎంపిడిఒ, సుహాసిని సహా 16 మంది తనపై దాడి చేశారని మండలంలోని ములకలాపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త గుడాల లక్ష్మి యలమంచిలి గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరంతా కులం పేరుతో దూషించి అన్యాయంగా తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# పని దినాల కల్పనలో వెనుకబాటుపై సమీక్షలు

## డ్వామా పిడి కె.పద్మ

రావికమతంః గత ఏడాది పని దినాలు కల్పనలో వెనుకబడి ఉన్నామని, పులు మందగించడానికి కారణాలపై మండలాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నామని డ్వామా పిడి కె.పద్మ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. 2018-2019 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధి కూలీలకు 2.24 కోట్లు పని దినాలు కల్పించాలని లక్ష్యంగా కాగా, కేవలం 81.30 లక్షల పని దినాలు మాత్రమే కూలీలు వినియోగించుకున్నారన్నారు. ఈ వెనుకబాటు తనానికి కారణాలను తెలుసుకుంటున్నామన్నారు. జిల్లాలో అనకాపల్లి లక్ష్యసాధనలో పూర్తిగా వెనుకబడి ఉందని, జి.మాడుగుల, చీడికాడ, నర్సీపట్నం మండలాలు ముందంలో ఉన్నాయని చెప్పారు. వెనుకబడిన మండలాల్లో సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి లక్ష్యాన్ని చేధిస్తామన్నారు. ఇంత వరకూ జిల్లాలో కల్పించిన పని దినాలకు రూ.2.20కోట్లు చెల్లించామని తెలిపారు.

# భానుడి భగభగలు

రోలుగుంటః తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు రోజులు నుంచి వడగాల్పులతో నరకయాతన పడుతున్నారు. ఉదయం 10 గంటలైతే చాలు బయటకు రాలేకపోతున్నారు. ఎండల కారణంగా వాహన చోదకులు రాకపోకలు సాగించేందుకు సాహసించడం లేదు. ఇటీవల నాట్లు వేసిన చెరకు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# నగరంలోని వివిధ సంస్ధలకు స్వచ్ఛతా అవార్డులు

విశాఖపట్నం :- స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 విధివిధానాలననుసరించి జివియంసి పరిధిలో ఉన్న హెూటల్స్, పాఠశాలలు, ఆర్.డబ్ల్యుఏలు, మార్కెట్ అసోసియేషన్, ప్రభుత్వ ఆఫీసులు, ఆసుపత్రులులో నగర ప్రజలు భాగస్వాములును చేయడానికి స్వచ్ఛతా అవార్డులు ప్రదానం చేయనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల పరిశుభ్ర నిర్వహణ, మంచినీరు - త్రాగునీటి అందుబాటు పరిశుభ్రత, స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ భారత్ అంశాలలో స్వచ్ఛతా అవార్డులుకు పోటీలు నిర్వహిస్తారు. కావున పైన పేర్కొన్నా అన్ని అంశాలను సమిష్టిగా నిర్వహించే వారికి స్వచ్ఛతా ర్యాంకులు ఆయా స్ధాయిల ననుసరించి ప్రకటిస్తారు. ఈ పోటీల ద్వారా కనీస అవసరాల వెసులుబాటుపై సమీక్షించుకొనుటకు, మెరుగు పరచుటకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, స్వచ్ఛ భారత్ నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ 2020 నందు మెరుగైన ర్యాంకు పొందుటకు మరియు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు ఉపకరిస్తుందని పేర్కొన్నారు. కావున ఈ అవకాశాన్ని పైన తెలిపిన అన్ని సంస్ధలు వినియోగించుకొని స్వచ్ఛతా పోటీలలో పాల్గొని స్వచ్ఛ సంస్ధలుగా పేరు సంపాదించుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

## మల్కాపురం ట్రాఫిక్ ఎస్ఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన బి కాళిదాస్

### మల్కాపురం పోలీస్ స్టేషన్ ట్రాఫిక్



ములగాడ:విభాగంలో నూతన ఎస్ఐ గా గురువారం బి కాళిదాస్ నూతన బాధ్యతలు చేపట్టారు ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలను సక్రమంగా తీర్చిదిద్దుతానని అదేవిధంగా మైనర్ బాలుడు వాహనం నడిపితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా మద్యపానం సేవించి వాహనం నడిపితే ఉపేక్షించకుండా వారి పైన కఠిన చర్యలు తప్పవని వేగం కన్నా ప్రాణం మిన్న అంటూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు రక్షణ కవచంగా హెల్మెట్లు ధరించాలని ప్రధాన రహదారి మీద ఇష్టానుసారంగా వాహనాలు నిలపరాదని ఆయన హెచ్చరించారు నూతన బాధ్యతలు చేపట్టిన కాళిదాస్ ఎస్ఐ కు సిబ్బంది స్వాగతం పలికారు.

# ఈజీ హంట్ యాప్‌తో ఎన్నో ప్రయోజనాలు



డాబాగార్డెన్స్ : ప్రస్తుతం ఉన్న ఆధునిక ప్రపంచంలో అన్ని అంశాలను అందుబాటులోకి తెచ్చేందుకు ఈజీ హంట్ యాప్ ను రూపొందించినట్లు ఈజీ హంట్ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వెంకటేష్ మూర్తి పేర్కొన్నారు. గురువారం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లో వెంకటేష్ మూర్తి మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా సోషల్ కమిట్మెంట్ అంశాలు, బ్లడ్ డోనర్స్ వివరాలు, రైతులకు కావలసిన, జనరల్ పబ్లిక్ కు కావలసిన సమాచారం, నిరుద్యోగ సమస్యలకు సంబంధించిన, ఈ కామర్స్ ఎడ్యుకేషన్, రూట్ మ్యాప్స్, బిజినెస్ సర్వీసెస్, తదితర అన్ని విధాల అంశాలను పొందుపరచటం జరిగిందన్నారు. ఈ యాప్ ద్వారా అన్ని తరగతుల వారు తమకు కావలసిన పూర్తి సమాచారాన్ని పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు వెంకటేష్, కళ్యాణ్, ప్రసన్న, భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాజభివృద్ధిలో జర్నలిస్టులదే కీలకపాత్ర

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన పాత్రికేయులు



విశాఖపట్నం : సమాజాభివృద్ధిలో జర్నలిస్టులదే కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ వాడరేవుల వినయ్‌చంద్ అన్నారు. ఇటీవలే కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్‌చంద్‌ను గురువారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించి సింహాద్రినాథుడి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టులు అందిస్తున్న సేవలను వివరించారు. వి.జె.ఎఫ్. సభ్యుల సంక్షేమం కోసం చేపడుతున్న ఆయా కార్యక్రమాలను వివరించి అందుకు సంబంధించిన కార్యక్రమాలను అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కలెక్టర్‌కు వివరించారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి తమవంతు చేయూతనందించాలని కోరారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు కలెక్టర్‌కు క్యాలండర్లు, ఫోటోలు గౌరవపూర్వకంగా అందజేశారు. ఎ.పి.డబ్ల్యూ.జె.ఎఫ్. అర్బన్ అధ్యక్షులు పి. నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ యూనియన్ పనిచేస్తుందన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యదర్శి అనురాథ, వి.జె.ఎఫ్. జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్ తదితరులు కలెక్టర్‌ను పరిచయం చేసుకున్నారు.

దీనితో పాటు బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ తరపున యూనియన్ ప్రతినిధులు ఇరోతి ఈశ్వరరావు, విజయ్‌లు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అక్రిడియేషన్ కమిటీలో బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టులకు సభ్యత్వం కల్పించాలని కోరారు. సీనియర్ పాత్రికేయులు, వి.జె.ఎఫ్. ఫెడరేషన్ నాయకులు గిరిబాబు, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, బండారు శివ ప్రసాద్, డి. రవికుమార్, పాత్రుడు, డేవిడ్‌రాజ్, కామాకుల మురళీకృష్ణ, సనపల మాధవరావు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడండి

## పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించండి

## సిరిపురం కూడలి వద్ద ఫ్లవర్ షాపుల మూసివేత

## వాల్తేర్ మెయిన్‌రోడ్, పందిమెట్ట, నోవాటెల్

## హెూటల్ జంక్షన్ సందర్శన

## మూడవజోన్‌లో పర్యటన, పరిశీలన

## జివియంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: మూడవజోన్ 19వ వార్డుకు చెందిన రహదారులు, పుట్‌పాత్‌లు, డ్రెయిన్లు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటన సందర్భంగా సోమవారం ముడవజోన్‌లోని 19 వ వార్డులో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని, మేన్‌హెూల్స్ తెరచి మురుగు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు.

సిరిపురం కూడలి వద్ద ఫ్లవర్ షాపుల వారు డ్రెయిన్లలో చెత్త బ్లాక్ చేసి మురుగుకు ఆటంకం కల్గిస్తున్నందున షాపులను మూసివేసి , పరిసరాలు, డ్రెయిన్లు శుభ్రం చేసిన తరువాత తెరవాలని జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏసిపి సత్యనారాయణను ఆదేశించారు. రోడ్ మార్జిన్లు, నడకదారులలో ఉన్న మొక్కలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వాల్తేర్ మెయిన్ రోడ్, సర్క్యూట్ హౌస్, పందిమెట్ట, నోవాటెల్ కూడళ్ళను సందర్శించి పలు సూచనలు చేశారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ద చూపాలని, మిని స్వీపింగ్ మేషిన్లను వినియోగించి రహదారులు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. వర్షాకాలం వచ్చినందున మురుగు, నీరు నిల్వఉండకుండా దోమల ఉత్పత్తికి అవకాశం లేకుండా (నో బ్రీడింగ్ పాయింట్స్) చూడాలని పేర్కొన్నారు. మూడవజోన్ పర్యటన, పరిశీలన జరిపి పలు సూచనలు చేశారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఇఇలు కేశవరెడ్డి, గణేష్ కుమార్ ఏసిపి సత్యనారాయణ, డి.ఇ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీల్లో పట్టు సాధించాలి

## దేవరాపల్లిలో వైకాపా శ్రేణుల ముఖ్య సమావేశం నిర్ణయం

దేవరాపల్లి :- రానున్న స్థానిక ఎన్నికల్లో వై కా పా పట్టు సాధించి ,అన్నీ స్థానాల్లో తమ అభ్యర్థులు గెలుపుకు అందరూ క ృషి చేయాలని ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పిలుపు నిచ్చారు.

మండల కేంద్రం దేవరాపల్లిలోని ద్రోణం రాజు ఆడిటోరియంలో గురువారం మండల వైస్సార్సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కర్రి సత్యం అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో ఎంపీపీ కిలపర్తి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వైస్సార్సీపీ ని బలోపేతం చేసి ,పంచాయితీ ఎన్నికల్లో మండలంలోని 27 గ్రామ పంచాయితీలో వార్డు సభ్యులు ,సర్పంచులు భారీ మెజార్టీతో గెలిపించి యువ ముఖ్యమంత్రి వై ఎస్ .జగన్ కు కానుకగా అందించాలన్నారు .పార్టీలో ఏ ఒక్కరూ అంతర్గత కలహాలకు పోకుండా అందరూ ఒకే మాట ఒకే తాటిపై నడిచి పార్టీకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు .వర్గ పోరు రాజకీయలకు అవకాశం లేకుండా ప్రతి కార్యకర్త ,నాయకులు క్రమశిక్షణతో పనిచేయాలన్నారు

.అదే స్ఫూర్తితో ఎంపిటీసీ ,జడ్పీటిసీ ఎన్నికలకు వెళ్లాలని కోరారు .నిబద్ధతతో పార్టీని నడిపించి ,రెండో సారి మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి బూడి ముత్యాలనాయుడుకి వైకాపా శ్రేణులు క ృతజ్ఞతలు తెలిపారు .

# 16న 'బూడి' విజయోత్సవ సభ

మాడుగులః నియోజక వర్గ శాసనసభ్యులుగా రెండో సారి గెలుపొంది ,ప్రమాణ స్వీకారం చేసి ,ప్రభుత్వ విప్ గా తిరిగివస్తున్న బూడి ముత్యాలనాయుడు కు ఈ నెల 16 న భారీ స్వాగతం పలికేందుకు వై కా పా శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తారువ గ్రామంలో ఆదివారం విజయోత్సవ సభ జరుగుతుందని ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ,కర్రి సత్యం తెలిపారు .ఆదివారం ఉదయం 11 గంటలకు విశాఖ ఎయిర్ పోర్ట్ కు మండలంలోని కార్యకర్తలంతా హజరై బూడి కి స్వాగతం పలకాలన్నారు .అక్కడ నుంచి ర్యాలీ గా తరలివచ్చి తారువలో జరుగు విజయోత్సవంలో పాల్గొనాలన్నారు .ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వై కా పా నాయకులు బురే బాబురావు ,గుండెపు రాము ,వరదపురెడ్డి సింహాచలం నాయుడు ,ఆవుగడ్డ రాంమూర్తి నాయుడు ,బొద్ది పేరి నాయుడు ,రొంగలి శెంకర్ ,ఆదిరెడ్డి సూర్యనారాయణ ,సి హెచ్ .సత్య వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు విస్తరణకు సర్వే

గొలుగొండః కేడిపేట నర్సీపట్నం మార్గంలో సుమారుగా 12 కిలో మీటర్లు మేర రోడ్డు విస్తరణ పనులకు సర్వే ప్రారంభించారు. ఈ మేరకు ఆర్అండ్‌బి జేఈ ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం నుంచి చీడిగుమ్మల వరకు ఐదు కిలో మీటర్లు, పప్పుశెట్టిపాలెం జంక్షన్ నుంచి గొలుగొండ వరకు నాలుగు కిలో మీటర్లు, చిన్నయ్యపాలెం నుంచి చోద్యం వరకు మూడు కిలో మీటర్లు మేర రోడ్డు 29 అడుగుల విస్తరణ మేర విస్తరణ చేపడతామన్నారు. ఈ పనుల కోసం రూ.13కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. సర్వే పూర్తి చేసిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ రోడ్డు పనులు పూర్తి అయితే వాహన చోదకుల ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు.

## *16న కళాసంఘాల ప్రత్యక్ష ఎన్నికలు*

విశాఖపట్నం : గానం, సంగీతం, సాహిత్యం, నృత్యం, నాటకం, చిత్రలేఖనం, మిమిక్రీ, మ్యూజిక్ తదితర అంశాలకు చెందిన కళాసంఘాలతో పదేళ్ల క్రితం ఆవిర్భవించిన విశాఖ కళా సంఘాల సంక్షేమ సంఘం (వికసం) పాలకవర్గానికి ఈ నెల 16న ప్రత్యక్షంగా ఎన్నికలు (ప్రజాస్వామ్య పద్ధతి) జరగనున్నాయని వికసం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో వందకుపైగా కళాసంస్థలతో ఉన్న ఈ వికసంలో కొత్తగా స్థాపించబడిన సంస్థలు కూడా చేరాలన్నారు. 16న ఉదయం 10 గంటలకు వైశాఖి జల ఉద్యానవనంలో జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికైనా, ఓటు వేయడానికైనా వికసంలో సభ్యులై ఉండాలన్నారు. ప్రతి సంఘంలోనూ అధ్యక్ష కార్యదర్శులకు ఓటు హక్కు ఉంటుందని చెన్నా తిరుమలరావు తెలిపారు. ఆసక్తిగల కళాసంఘాల ప్రతినిధులు ఈ నెల 14వ తేదీలోపు వివరాలు అందజేయవలసి ఉన్నదన్నారు. వ ం రి ని ్న వివరాలకు 9948445267 సెల్ నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

## *బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్ల ఫలితాలు ప్రదర్శన*

నర్సీపట్నంః బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్లలో ఒకటో తరగతిలో చేరేందుకు నిర్వహించిన డ్రా ఫలితాలు విడుదలయ్యాయని నర్సీపట్నం ఏఎస్‌డబ్ల్యూఒ తెరపల్లి సత్యనారాయణ తెలిపారు. నర్సీపట్నం ఏఎస్‌డబ్ల్యూఒ కార్యాలయంలో వీటిని ప్రదర్శించామన్నారు. బెస్ట్ ఎవైలబుల్ పాఠశాల ప్రవేశ ఫలితాలు వివరాలు ఫోన్‌లో సమాచారం ఇవ్వడం జరుగుతుందని, ఫోన్‌లో సమాచారం అందని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఫలితాలు జాబితాను ప్రదర్శించారని తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు

నాతవరంః ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్థానిక ఎంపిడిఒ రోజారాణి తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు సంబంధించి మండలంలో 27 పంచాయతీ పరిధిలో మొత్తం 278 వార్డులు ఉన్నాయని తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 51,095 ఓటర్లు ఉన్నారన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు పంచాయతీలో గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయా గ్రామసభలో కులాల వారీగా ఓటర్ల వివరాలను వెల్లడిస్తామన్నారు. వాటిలో ఏమైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే నిబంధనల ప్రకారం సరి చేస్తామన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో వై కా పా పట్టు సాధించాలి

**- దేవరాపల్లిలో వై సి పి శ్రేణుల ముఖ్య సమావేశం నిర్ణయం**

**- 16 న తారువలో" బూడి " విజయోత్సవ సభ**



దేవరాపల్లి :- రానున్న స్థానిక ఎన్నికల్లో వై కా పా పట్టు సాధించి ,అన్నీ స్థానాల్లో తమ అభ్యర్థులు గెలుపుకు అందరూ క ృషి చేయాలని ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పిలుపు నిచ్చారు .మండల కేంద్రం దేవరాపల్లిలోని ద్రోణం రాజు ఆడిటోరియంలో గురువారం మండల వైస్సార్సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కర్రి సత్యం అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో ఎంపీపీ కిలపర్తి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వైస్సార్సీపీ ని బలోపేతం చేసి ,పంచాయితీ ఎన్నికల్లో మండలంలోని 27 గ్రామ పంచాయితీలో వార్డు సభ్యులు ,సర్పంచులు భారీ మెజార్టీతో గెలిపించి యువ ముఖ్యమంత్రి వై ఎస్ .జగన్ కు కానుకగా అందించాలన్నారు .పార్టీలో ఏ ఒక్కరూ అంతర్గత కలహాలకు పోకుండా అందరూ ఒకే మాట ఒకే తాటిపై నడిచి పార్టీకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు .వర్గ పోరు రాజకీయలకు అవకాశం లేకుండా ప్రతి కార్యకర్త ,నాయకులు క్రమశిక్షణతో పనిచేయాలన్నారు .అదే స్ఫూర్తితో ఎంపిటీసీ ,జడ్పీటిసీ ఎన్నికలకు వెళ్లాలని కోరారు .నిబద్ధతతో పార్టీని నడిపించి ,రెండో సారి మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి బూడి ముత్యాలనాయుడు కి వై కా పా శ్రేణులు క ృతజ్ఞతలు తెలిపారు .

# విజయభాను

## సంపాదకీయం

### వాణిజ్య యుద్ధం

చైనా ఉక్కుపాదం మోపడానికి తెరవెనుక పావులు కదుపుతుంటే, తమ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం హాంకాంగ్ ప్రజలు ప్రతిఘటిస్తున్నారు. బుధవారం నుంచి హాంకాంగ్ ప్రజలు నిరసన ప్రదర్శనలు సాగిస్తూనే ఉన్నారు. 1997 నుంచి రెండు దశాబ్దాలకు పైగా హాంకాంగ్ ప్రజలు చైనా ఆధిపత్యాన్ని వీలైనంత అడ్డుకుంటూనే ఉన్నారు. ఒక్కోసారి ఈ నిరసన తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నది. తాజాగా హాంకాంగ్ ప్రభుత్వం చైనాకు అనుమానితులను అప్పగించే చట్టం చేయబోవడంతో నిరసనలు భగ్గుమన్నాయి. ఆదివారం దాదాపు పది లక్షల మంది నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఈ నిరసనలు ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ చట్టాన్ని అడ్డుకోవడానికి మార్చి 31 వ తేదీన్నే హాంకాంగ్ ప్రజలు నిరసన ప్రదర్శనలు జరిపారు. ఏప్రిల్ 28న మరో ప్రదర్శన సాగింది. ఈ నెల ఆరవ తేదీన న్యాయవాదులు ప్రభుత్వ ప్రధాన కార్యాలయానికి ఎదురుగా మౌన ప్రదర్శన చేశారు. తొమ్మిదవ తేదీన లక్షలాదిమంది తరలిరావడంతో ఈ ప్రదర్శన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇప్పటికే హాంకాంగ్‌లో పరోక్షంగా చైనా శాసనం అమలవుతున్నది. ఈ చట్టం అమలులోకి వస్తే హాంకాంగ్‌లోని ఎవరినైనా చైనా అప్పగించమని కోరవచ్చు. నేరస్థులను అప్పగించడానికే ఈ చట్టం చేస్తున్నట్టు పైకి చెబుతున్నా, రాజకీయ అసమ్మతిని అణిచివేయడమే అసలు ఉద్దేశమని హాంకాంగ్ ప్రజలు అంటున్నారు. హాంకాంగ్ ప్రజల పోరాటం ఈ ఒక్క చట్టానికి సంబంధించినది కాదు. తమ అస్తిత్వ పరిరక్షణ, హక్కులకు సంబంధించినది. ఈ బిల్లుపై చర్చను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు హాంకాంగ్ ప్రభుత్వం ప్రకటించింది. అయినప్పటికీ హాంకాంగ్ ప్రజలు నమ్మడం లేదు. తమ హక్కుల పోరాటానికి ఇది ఆరంభం మాత్రమేనని అంటున్నారు. అమెరికాకు చైనాకు వాణిజ్య యుద్ధం సాగుతున్నది. సాంకేతికరంగంలో చైనా ఎదుగుదలను అమెరికా జీర్ణించుకోలేక పోతున్నదనే విమర్శలున్నాయి. చైనాకు చెందిన హువావెయి కంపెనీ అధికారిని అమెరికా కెనెడాలో అరెస్టు చేయించింది. దీంతో చైనా కెనెడాకు చెందిన ఒక వ్యాపారవేత్తను, మరో ప్రముఖుడిని అరెస్టు చేసింది. అమెరికా, చైనా వైషమ్యాలు హాంకాంగ్‌పై ప్రభావం చూపడం సాధారణమే. అయితే ఈ వివాదంలో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనే చర్చ వేరు. కానీ హాంకాంగ్ ప్రజల హక్కుల విషయంలో మాత్రం చైనాను కట్టడి చేయవలసిందే. 19వ శతాబ్దంలో రాచరికం ఉన్నప్పుడు చైనా నుంచి బ్రిటన్ హాంకాంగ్‌ను 99 ఏండ్ల లీజుకు తీసుకున్నది. ఆ లీజు గడువు 1997లో ముగియడంతో బ్రిటన్ హాంకాంగ్‌ను చైనాకు అప్పగించింది. అయితే చైనాలో ఉన్న వ్యవస్థకు, హాంకాంగ్ రాజకీయ, ఆర్థిక, పరిపాలనావ్యవస్థ భిన్నమైనది. అప్పటికే హాంకాంగ్‌లో ప్రజాస్వామ్య సంస్కృతి పాతుకుపోయింది. మరోవైపు ప్రపంచంలోని వ్యాపార దిగ్గజాలకు అడ్డాగా మారింది. ఈ నేపథ్యంలో హాంకాంగ్‌లోను తమ దేశంలో కలుపుకున్నప్పటికీ, అక్కడి వ్యవస్థలకు ముప్పు ఉండదని చైనా హామీ ఇచ్చింది. ఒకే దేశం రెండు వ్యవస్థలు అనే విధానాన్ని అమలు చేస్తామన్నది. కానీ క్రమేణా హాంకాంగ్ ప్రత్యేక అస్తిత్వాన్ని హరిస్తున్నది. హాంకాంగ్ శాసనసభ చైనా అనుకూలురతో నిండిపోయి ఉంటుంది. చైనా వ్యతిరేకులు చట్టసభలోకి అడుగుపెడితే, వారిని ఏదో కారణంగా బహిష్కరిస్తారు. హాంకాంగ్ ప్రభుత్వం చైనా చెప్పుచేతల్లో ఉంటుంది. చైనాలో రాజకీయ అసమ్మతికి తావు లేదు. కానీ చైనా ప్రభుత్వంతో ఏకీభవించని వారు హాంకాంగ్‌లో ఉంటారు. వారిని హాంకాంగ్ ప్రభుత్వం ద్వారా అణిచివేయడానికి చైనా ప్రయత్నిస్తుంటుంది. కొద్దికాలం కిందట హాంకాంగ్‌లోని ఐదుగురు పుస్తక ప్రచురణకర్తలు-విక్రేతలు అదృశ్యమయ్యారు. అదృశ్యమైన కొంతకాలానికి వారు చైనా టీవీలో మాట్లాడుతూ, తాము తప్పు చేశామని అంగీకార ప్రకటన చేశారు. వీరు చైనా పాలకవర్గాల వ్యతిరేక సాహిత్యం అమ్మేవారు. హాంకాంగ్‌లోని ఒక వ్యాపారి కూడా ఇదే విధంగా అదృశ్యమయ్యాడు. చైనా వంటి పెద్ద దేశంలో భాగంగా ఉంటూ, ఆ దేశ నిరంకుశ వ్యవస్థ నుంచి తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం హాంకాంగ్ ప్రజాస్వామ్య ప్రియులు చేస్తున్న పోరాటం ఆశ్చర్యకరమైనది.చైనా పక్కనే ఉన్న హాంకాంగ్‌ను బ్రిటన్ అధీనంలో పెట్టుకోవడాన్ని ఎవరూ సమర్థించరు. ఇదే రీతిలో హాంకాంగ్‌లోని వ్యాపార ప్రపంచంతో చైనాకు విభేదాలు ఉంటే ఉండవచ్చు. అమెరికాకు చైనాకు వాణిజ్య యుద్ధం సాగుతున్నది. సాంకేతికరంగంలో చైనా ఎదుగుదలను అమెరికా జీర్ణించుకోలేక పోతున్నదనే విమర్శలున్నాయి. చైనాకు చెందిన హువావెయి కంపెనీ అధికారిని అమెరి కా కెనెడాలో అరెస్టు చేయించింది. దీంతో చైనా కెనెడాకు చెందిన ఒక వ్యాపారవేత్తను, మరో ప్రముఖుడిని అరెస్టు చేసింది. అమెరికా, చైనా వైషమ్యాలు హాంకాంగ్‌పై ప్రభావం చూపడం సాధారణ మే. అయితే ఈ వివాదంలో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనే చర్చ వేరు. కానీ హాంకాంగ్ ప్రజల హక్కుల విషయంలో మాత్రం చైనాను కట్టడి చేయవలసిందే.

## సెప్టెంబరు 1నుండి ఇంటింటికీ రేషన్ సరుకులు!!

### పౌరసరఫరాల మంత్రి కొడాలి నాని..



అమరావతి : రాష్ట్రంలో వచ్చే సెప్టెంబరు 1వ తేదీ నుండి తెల్లరేషన్ కార్డు గల ప్రతి కుటుంబానికి 5కిలోలు, 10కిలోలు, 15కిలోలతో కూడిన రేషన్ బియ్యం, ఆరు లేదా ఏడు రకాల వివిధ నిత్యావసర సరుకులతో కూడిన బ్యాగులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వెల్లడించారు. గురువారం అమరావతి సచివాలయం నాల్గవ బ్లాకులో నూతన చాంబరులో ప్రవేశించి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ పేదలు, రైతుల సంక్షేమానికి ఈప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని దానిలో భాగంగానే సెప్టెంబరు 1 నుండి గ్రామ వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని పునరుద్ఘాటించారు. అదేవిధంగా రైతులు పంట వేయకముందే వారు పండించనున్న పంటకు కనీస మద్ధతు ధరను ముందుగానే ప్రకటించి ప్రతి రైతుకు మద్ధతు ధరను అందించేందుకు వీలుగా బడ్జెట్‌లో రూ.3వేల కోట్లతో మార్కెట్ ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాట్లు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, రవాణా శాఖా మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని), పౌరసరఫరాల శాఖ కమీషనర్ కోన శశిధర్, పౌరసరఫరాల సంస్థ ఎండి సూర్యకుమారి, నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప అప్పారావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఋణాల మంజూరులో బ్యాంకర్లు చొరవ చూపాలి

### బ్యాంకర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల డివిజన్ స్థాయి సమావేశములో కాకినాడ ఆర్.డి.ఓ జి.రాజకుమారి వెల్లడి



కాకినాడ : జిల్లా కలెక్టర్ వారి ఆదేశములు మేరకు కాకినాడ డివిజన్ కు సంబంధించి యస్.సి, బి.సి, కాపు, మైనారిటీ రుణాలు మంజూరుకు సంబంధించి ఈ రోజుసాయంత్రం రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయములో ఆర్.డి.ఓ జి.రాజకుమారి అద్యక్షతన సమావేశం నిర్వహించడమైనది. సదరు సమావేశంలో జిల్లా స్థాయి బ్యాంకు అధికార్లు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారులుపాల్గొన్నారు. ఈ సమావేశంలో యస్.సి, బి.సి, కాపు, మైనారిటీ మరియు క్రిస్టియన్ మైనారిటీ రుణాలుకు సంబంధించి లబ్ధిదారుల యూనిట్స్ కు సంబంధించి వెంటనే లబ్దిదారులకు మేలు చేకూర్చే విధముగా నిర్ణీత సమయములో బ్యాంకర్లు మరియు సంబంధిత అధికార్లు చర్య తీసుకోవాలని అదేవిదముగా సకాలంలో ఋణాల మంజూరుకుచొరవ చూపాలని సంబంధించి లబ్దిదారుల ఎంపిక మరియు ఋణాల మంజూరుకు లబ్ధిదారుల యూనిట్ పరిశీలన మరియు ఋణ మంజూరు వేగవంతము చేయాలని వెరిఫికేషన్ చేసి లోన్ మంజూరు చేయాలని తెలిపియున్నారు. ముఖ్యముగా మండలం లలో సంభంధిత బ్యాంకులు రుణల మంజూరులో తీవ్రజాప్యం జరుగుచున్నదని సంభందిత మండల స్థాయి అధికారులు సమావేశం దృష్టికి తీసుకురాగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ బి.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంభందిత బ్యాంకు అధికారులుతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో ఋణాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపియున్నారు ఆర్.డి.ఓ జి.రాజకుమారి మాట్లాడుచూ రుణల మంజూ రుకు సంబంధించి బ్యాంకర్లుతో సమన్వయపరుచు కొనుటకు గాను క్షేత్ర స్థాయిలో తాను మరియు మండలస్థాయి అధికార్లు బ్యాంకర్లుతో సమావేశం అవుతామని ఋణాల మంజూరుకు అవసరమైతే బ్యాంక్ భాట పడతామని తెలిపియున్నారు. ఈ యొక్క సమావేశంలో జిల్లా స్థాయి బ్యాంకు మేనేజర్ బి.వి. సుబ్రహ్మణ్యం, కాకినాడ డివిజన్ నందలి మండల పరిషత్ అభివృద్ధి అధికార్లుపాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

### మంచినీటి సమస్యలను పరిష్కారానికి కృషి



విశాఖపట్నం : గురువారం 13 వ వార్డు మధురానగర్ జి వి ఎం సి స్కూల్ లో జరిగిన రాజన్న బడి బాట కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ వై .యెస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె.కె రాజు పాల్గొని 375 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు . మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటలు పాఠశాలలోని కావలసిన వనరులను మంచినీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ స్కూల్ లో నీటి సమస్య గురించి తెలుసుకొని వెంటనే జి వి ఎం సి అధికారుల తో మాట్లాడి నీటి సమస్య పరిష్కరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు కృష్ణారావు గారు, దేవుడు బాబు ,స్వామి, 13వ వార్డు ప్రెసిడెంట్ సారిపిల్లీ గోవిందు, బీ.గోవింద ,రాము,చిన్న ,గోవిందు,రేవంతీ రావు తదితరులు పాల్గొన్నారు

## కవి సమయం

### పల్లలే సౌభాగ్యాలంట

పెంచిన తల్లి పంచ్చల్లో వుంది
కనికారం కడవల్నిండా వుంది
కంచాల్లో తిండి పుష్టిగా తినమంటుంది
పల్లెల్లో ఆమాటుంది.
పండగ, పబ్బం - ఇంటింట
ప్రతి యింట - చుట్టాలంట
పల్లె సంపద - బతుకులు పంట
ఇంటింట - ఆనందాలంట.
పద్యం చదివితే...
మళ్ళీ, మళ్ళీ ఫలకాలంటు
ఈలలుతో ఉత్సాహలెంతెంతో
పౌరాణిక నాటకాలు పల్లెల్లో యింకెంతో
బతుకులు బాట - పల్లె, పేటల్లో
దానాలకు చల్లని - చేతుల్లు
చేతార నిండంట
చేతార పెట్టినవాడు
పల్లె, పేటంట.
పల్లె, పేటలు, కళకళలాడే రోజులు వస్తున్నాయ్
పల్లెలు కేమి కొరదే లేదని పిద్దాం
చూడముచ్చటగ - పల్లెలు- అనిపిద్దాం
గాంధీ చెప్పిన మాటలు
పల్లె, పేటలు సౌభాగ్యలంట.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

| మాసం : జ్యేష్ఠ; తిథి : ద్వాదశి ప.3.55; స్వాతి ఉ.11.09; సా.వ.4.37ల 6.11. | శుక్రవారం 14-06 -2019 |
|---|---|

**మేషం** : ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. **వృషభం** : బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిథునం** : దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరట నిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు చవి చూడాల్సి వస్తుంది. **కర్కాటకం** : వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కు కుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకుబడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుం బీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. **సింహం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. **కన్య** : ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసి రాగలదు. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరిస్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. **తుల** : నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు.. **వృశ్చికం** : రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కను పరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. **ధనుస్సు** : ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమా లకు సహాయ సహకారాలు అందిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. **కుంభం** : వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. **మీనం** :సత్కాలం ఆసన్నమైంది, మీ ఆలోచనలు, పథకాలు అమలు చేయండి. అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యో గస్తులు యూనియన్ కార్య కలాపాల్లో తలమునకలై ఉంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన

## వేంకటేశ్వరుని సత్య లీలలు..

### సంకీర్తన



నిత్యకల్యాణం.. పచ్చతోరణం అనే మాట వేంకటేశ్వరస్వామికి సంబంధించినదే. అసలే వైభవంతో వెలుగొందే స్వామి .. అలాంటి ఆయ న కల్యాణోత్సవం చూడటానికి రెండుకళ్ళూ చాలవు. స్వామి కల్యాణోత్సవాన్ని తిలకించడమే ఈ జన్మకి దక్కిన మొదటి అదృష్టమైతే, ఇక ఆ స్వామికి కల్యాణోత్సవాన్ని జరిపించడం వలన ఎంతటి పుణ్యఫలితాలు కలుగుతాయో అర్థం చేసుకోవచ్చు.అందుకే తిరుమలలో స్వామికి కల్యాణం జరిపించడానికి భక్తులు పోటీలు పడుతుంటారు. ఇక అంతవరకూ వెళ్లే అవకాశం లేని వాళ్లు తమకి దగ్గరలో గల వేంకటేశ్వరస్వామికి కల్యాణం జరిపిస్తుంటారు. అవకాశాన్ని బట్టి కుటుంబసభ్యుల వరకూ .. బంధువులను పిలిచి ఈ వేడుకను జరుపుతుంటారు. మనసు లోని కోరికలు ఫలించడం కోసం .. ఫలించడం వలన ఈ వేడుకను జరిపిస్తుంటారు.ఇక ప్రతి ఏడాది ఈ వేడుకను జరిపించే భక్తుల సంఖ్య కూడా అధికంగానే వుంటుంది. వేంకటేశ్వర స్వామికి .. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఇలా కల్యాణాన్ని జరిపించడం వలన, సమస్త కష్టనష్టాలు తొలగిపోతాయి. దోషాలు .. పాపాలు .. నశించిపోతాయి. దారిద్ర్యము .. దుఃఖము దూరమై ఆయురారోగ్యాలు కలుగుతాయి. స్వామివారి కల్యాణాన్ని చేయించినవారికి ఎంతటి పుణ్యఫలం లభిస్తుందో, చూసినవారికి సైతం అంతటి పుణ్యఫలం లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

లోకకళ్యాణం కొరకై యజ్ఞం తలపెట్టిన మహర్షులు త్రిమూర్తులలో గొప్పవారెవరో నిర్ణయించమని భృగుమహర్షిని పంపుతారు. అరికాలిలో నేత్రం కారణంగా తనకి గల శక్తిపట్ల గర్వితుడై ఉన్న భృగు మహర్షి, తొలుత సత్య లోకాన్ని చేరాడు. వేదగానం చేస్తూ బ్రహ్మ దేవుడు, ఆయన గాత్రానికి వీణానాదాన్ని అంది స్తూ సరస్వతీ దేవి సంగీతంలో సంలీనులై ఉన్నా రు. ఆలుమగలిద్దరూ ఒకే అనుభూతిలో లయిం చి ఉండగా ఆ అనునాదం అనంతమై విస్తరిం చింది. భృఎగు రాక వారిని ఆటంక పరచ లేదు. దాంతో వారు ఆయన రాకకి స్పందించ లేదు. బ్రహ్మకు భూలోకంలో ఆలయాలుం డవని శపించిన భృగవు, నేరుగా కైలాసానికి వెళ్ళాడు.

కైలాసంలో శివపార్వ తులు నాట్యంలో లీనమై ఉన్నారు. ఆది దంపతులతో బాటు గణపతి కుమారస్వామి సహితంగా నందీ భృంగీ, రుద గ్రణాలు ఆ పారవశ్యంలో ఉన్నారు. ఇక్కడా భృగు మహర్షికి స్వాగత సత్కారాలు లభించ లేదు. పార్వతీపరమేశ్వరులు తాళం తప్పకుండా చేస్తున్న నాట్యం సర్వసృష్టికీ శృతిలయలై ఉంది. అహంకార రహితుడై ఉండి ఉంటే భృగు మహర్షి, ఆది దేవుడు నాట్యమాపి తనని పలక రించే వరకూ సహజంగా, భక్తిగా, వేచి ఉండేవాడు. కానీ భృగువుకి అదనపు శక్తి ఉంది. దాని తాలూకూ అహంకారమూ ఉంది. కాబట్టి భక్తుడు భగవంతుడి కోసం వేచి ఉండటం కాదు, భగవంతుడే భక్తుడి రాక కోసం మెళకు వతో ఉండాలనుకున్నాడు. దాంతో ఆగ్రహాన్ని నిగ్రహించుకోలేక లింగాకృతికే తప్ప పరమే శ్వరుడి రూపానికి అర్చనలుండ రాదని శపించి వైకుంఠానికి వెళ్ళాడు. అక్కడ లక్ష్మీనారాయణు లు చదరంగ వినోదంలో ఉన్నారు. సత్యలోకంలో బ్రహ్మ సరస్వతుల హృదయాలు సంగీత భరితమైతే, కైలాసంలో శివపార్వతుల తనువులు నాట్యగతిలోల యించి ఉన్నారు. వైకుంఠంలో



లక్ష్మీ విష్ణువులు మేధస్సు పరంగా చదరంగ క్రీడలో మునిగి ఉన్నారు. సృష్టి స్థితి లయకారులం కదా అని త్రిమూర్తుల్లో ఎవరూ ఇల్లాలితో గడపటానికి టైం లేదు. బిజీగా ఉన్నాం అనలేదు, అను కోలేదు.

క్రీడా వినోదంలో మునిగి ఉన్న శ్రీహరి శ్రీదేవిలను చూశాడు భృగువు. అప్పటికే ఆగ్ర హం హద్దులు దాటి ఉంది. కాలెత్తి మహా విష్ణు వు వక్షస్థలంపై తన్నాడు. గుండెలపై తన్నిన బిడ్డణ్ణి చూసిన తండ్రిలా శాంతంగా చిరునవ్వు నవ్వాడు శ్రీహరి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# తాగునీరు లేక అవస్థలు పడుతున్న ప్రజలు

అనంతగిరి : మండలంలోని పెదబిడ్డ, పంచాయతీ లో నందుల వలస, చిట్టం వలస, సమ రెడ్డిపాలెం, గ్రామా లలో త్రాగు నీటి ఎద్దడి నెలకొంది ఆయా గ్రామాలలో త్రాగునీరు పథకాలు లేక పోవడంతో త్రాగు నీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావలసి వస్తుంది. ఎన్నిసార్లు అధికారులు ప్రజా ప్రతినిధులు వద్ద ఆయా గ్రామ ప్రజలు మొరపెట్టుకున్నా సమస్యను పరిష్కరించే నాధుడే కరువయ్యాడు వేసవి కాలం అంతా కలుషితమైన ఊట గెడ్డల నీటిని ఆశ్రయించడం జరుగుతుంది.

దీనివలన మలేరియా, టైఫాయిడ్ చర్మరోగాలు బారిన పడడం జరుగుతుంది. గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి నీటి పథకాలు నిర్మించి నీటి సమస్యలు పరిష్కరించాలని పై గ్రామస్తులు కోరుచున్నారు.

లేనిచో మండల కేంద్రంలో గ్రామ ప్రజలందరూ ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ విషయం ఆర్డబ్ల్యూ యస్ ఏఈఈ చిరంజీవిని సంప్రదించగా పై గ్రామాలకు నీటి పథకాలకు ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించామని నిధులు వచ్చిన వెంటనే పనులు మొదలు పెడతామని తెలిపినారు.

**CHANGE OF NAME**

**I, SK RAHIM,**
**S/o.Shilar (Army my personal No:15167832-P residing at D.No.58-2-80, Shyam Nagar Colony Marripalem, Visakhapatnam-530018 do here by declared that I changed my Old name**
**SK RAHIM**
**to new name**
**SHAIK RAHIM**
**I request all to consider my name SHAIK RAHIM from today onwards.**

**CHANGE OF DATE OF BIRTH**

**I, SHAIK FEROZ**
**S/o.Shilar (Army my personal No:15167832-P residing at D.No.58-2-80, Shyam Nagar Colony Marripalem, Visakhapatnam-530018 do here by declared that I changed my Date of Birth**
**13/08/2010**
**corrected Date of Birth**
**13/08/2011**
**I request all to consider my Date of Birth 13/08/2011 from today onwards.**

**మార్కులిస్టు పడిపోయినది**

సాంకేత్ జైన్, S/o. జైన్ సురేష్ అను నేను సీతమ్మధార నుండి సిబిఎం కాంపౌండ్‌కు ఇల్లు మారుతుండగా నా యొక్క 10వతరగతి మార్కులిస్టు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, ప్రొవిజినల్ సర్టిఫికేట్ పోయినది.
**Provisional Certificate Bearing Roll No: 4140530**
దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

**Sanketh Jain**
**S/o.Jain Suresh**
**R/o.50-50-38/9,**
**TPT Colony,**
**Opp.Jasmine Villa Apts,**
**Visakhapatnam.**

**CHANGE OF NAME**

**I, TADI SHANTHI**
**W/o. Tadi Babji,**
**Resident of D.No.34-9-12/A, RASI VEEDHI, GNANAPURAM, Visakhapatnam do hereby declared that changed my old name**
**TADI SHANTHI**
**to new name**
**TADI SEASHARATNAM,**
**I request all to consider my name**
**TADI SEASHARATNAM.**

**పాస్‌పోర్టు పోయినది**

**నేను ఈ దిగువ అడ్రస్‌లో నివసిస్తూయున్నాను. తేది 01-06-2019న నేను నా యింటి నుండి I Town దగ్గర కోటవీధికి టూ వీలర్ పై ప్రయాణిస్తూ ఉండగా, నాతో ఉన్న ప్లాస్టిక్ కవర్ సంచి పోయినది. దానిలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.L6551437 ఉండడంతో పోయినది. ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి దిగువ అడ్రసులో అందజేయగలరని కోరుతున్నాను.**

**VADAMODULA YELLAJI**
**S/o.Vadamodula Nooka Raju**
**# 20-22-16,**
**Paindora Peta,**
**Near Gandhi Statue,**
**Kotha Jalaripeta,**
**Visakhapatnam-530001**
**Cell: 7680867956**
**8374554715**

**IN THE HON'BLE COURT OF**
**THE IV ADDL. DISTRICT & SESSIONS JUDGE**
**AT : VISAKHAPATNAM**
**Crl. MU. 49/2018**

Between :
Gorle Peda Saibaba, S/o. Late. Ramakrishna Rao,
D.No. 6-231, Prahalladhapuram, Simhachalam, Visakhapatnam
…Appellant

And
1. State rep. by Public Prosecutor,
2. Gorle Someswaramma, W/o. Peda Saibaba,
D.No.9/77, Seetharamayya Colony, Vepagunta,
Visakhapatnam-530027. ...Respondents

**NOTICE**

**To, RESPONDENT No.2**
**Gorle Someswaramma,** W/o. Peda Saibaba,
D.No.9/77, Seetharamayya Colony, Vepagunta,
Visakhapatnam-530027.

Whereas, Gorle Peda Saibaba, the appellant in the above matter has filed an appeal being Crl. MU.49/2018 against the Judgment passed in C.C.255/2012 by the Hon'ble II MMC (Railways) Visakhapatnam. You are shown as Respondent No.2 in the said appeal. This notice is hereby given to you that the hearing of the above matter is adjourned to **20-07-2019** and you are summoned to appear before this Court on the said date, at **10:30 a.m.** before the above said Court and in default of your appearance on that date, the matter will be heard and determined in your absence on the material available in the Court as per law.

(By Order of the Court)
**V. SARAVANNA,**
Advocate for Appellant
D.No. 10-53-278, Flat No-4, Black No.6,
L.I. G. Quarters, Nehrunagar, Visakhapatnam-2

## రాజన్న బడిబాటలో భాగంగా విద్యార్థులకు బట్టలు పంపిణీ

ముఖ్య అతిథిగా వైసీపీ 55వ వార్డు అధ్యక్షులు బట్టు



పరవాడ: ఇస్లాంపేట జిల్లాపరిషత్ హైస్కూల్ లో రాజన్న బడిబాటలో భాగంగా విద్యార్థులుకు బట్టలు మరియు షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 55వ వార్డు వైసిపి అధ్యక్షులు బట్టుసన్యాశిరావు హజరై ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. 652 జతలు బట్టలు మరియు 463 జతలు షూస్ విద్యార్థులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దావుద్, వినోద్, హెచ్ఎమ్ అప్పలరాజు, చైర్మన్ మసీద్, సత్యనారాయణ,రమణ, అప్పారావు, వెంకటరావు, అదీల్, బాబు, నైసాద్ తథితర్లుపోల్గోన్నారు. అనంతరము రంజాద్ అలీ తన ఆర్ధిక సహాయంతో వంద ప్లేట్లును విద్యార్థులుకు పంపిణీ చేసారు. మొక్కలరాజు ఆర్ధిక సహయంతో పర్యావరణానికి పెద్దపీటవేస్తూ స్కూల్ అవరణంలో వేసుందుకుగానూ ఇరవై మొక్కలును పంపిణీ చేశారు.

## ఘనంగా శ్రీ గంటాలమ్మ అమ్మవారు పండుగ



అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడక గ్రామ ప్రజల ఆరాధ్య దేవతైన శ్రీ గంటాలమ్మ అమ్మవారు పండుగ గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండె గుడికి చేరుకుని అమ్మవారిని దర్శించికొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వైసిపి నాయకులు వాసుపల్లి శ్రీనివాసురావు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఎర్పాటు చేసారు .వైసిపి నాయకులు సూరాడ ధనరాజు, గంగిరి రవి ,బిజెపి నాయకులు మేరుగు కాసుబాబు, పూడిమడకలోని నాలుగు గ్రామాలతో పాటు ఇతర గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## సప్లిమెంటరీ ఫలితాలలో శ్రీసాయి విద్యార్థుల ప్రతిభ

యానాం : ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు వెలువరించిన అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో యానాం శ్రీసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ఎం.లోవరాజు తెలిపారు. మంత్తం కళాశాల సప్లమెంటరీ పరీక్షకు వెళ్ళిన పదిమంది 10కి పది గ్రేడ్ పాయింట్లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను నల్లం విద్యాసంస్థల ఛైర్మన్ నల్లం నాగబాబు, డెరెక్టర్ నల్లం రాము, ప్రిన్సిపాల్ ఎం.లోవరాజు, తదితర అధ్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మి నృసింహస్వామి కల్యాణ మహోత్సవం

భీమునిపట్నం : శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణమహోత్సవం గురువారం దేవాలయం ట్రస్టీ రొంపిచర్ల శింగరాచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు సాయంత్రం నిర్వహించిన ఈ కళ్యాణమహోత్సవం లో ను తిలకించేందుకు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

**IN THE HON'BLE COURT OF THE CHIEF METROPOLITAN MAGISTRATE AT : VISAKHAPATNAM.**
**C.C.55/2011**

Between:
M/s. Prathyusha Associates Shipping Pvt., Ltd.,
Rep. by its Authorized Signatory Sri. P.V.Prabhakara Rao,
S/o. P. Venkayya Naidu, Hindu, aged 30 years,
D.No. 25-40-12, Gangulavari Street, Visakhapatnam-01
**…Complainant**

And
1. M/s. Roopdev Minerals Private Limited,
2. Sri. Vijay Babulal Balar, Managing Director,
M/s. Roopdev Minerals Private Limited, **…Accused**

**NOTICE OF PROCLAMATION**

To,
**Accused No-1:**
**M/s. Roopdev Minerals Private Limited,**
Old No.427, New No.271, 7th Main, 8th Cross, Jayanagar II Block, P.o. Bangalore -560062, Karnataka State.

**Accused No-2:**
**Sri. Vijay Babulal Balar, Managing Director,**
M/s. Roopdev Minerals Private Limited,
No. S4, T4 30 Cross, # 1009, A-wing, 10th Floor, No-9,
7th Block, Jaynagar, P.O. Bangalore - 560082, Karnataka State.

**NOTICE OF PROCLAMATION UNDER 82 & 83 of CR. P.C.**

The Complainant filed the above C.C.No.55/2011 under sections 138 & 142 of NI Act against both the accused stated as above. The Hon'ble Court has issued Non Bailable Warrant (NBW) against both of you and the same is pending since 2012 as are not appeared before the Hon'ble Court. However, you are concealing your appearance and absconding since long time, the police also have unable to execute the warrant. As per the direction of the Hon'ble Court that both of you are required to appear before the Hon'ble Court on **20-06-2019 at 10:30 A.M** personally and explain your absence before the Court in the above matter. Failing which the Court will order you as proclaimed offenders

(By Order of the Hon'ble Court)
**K.V. RAMA MURTHY & K. NARASIMHA MURTHY**
**Advocates,**
"SADGAMAYA" D.No.48-8-9, Dwarakanagar, Visakhapatnam.

## దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం అమలు చేయాలి

నర్సీపట్నం : నిరుపేద దళితులకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా భూమి లేని ప్రతీ దళిత కుటుంబానికి ఎకరాకు రూ.25 లక్షలు భూమి కొనుగోలు పథకాన్ని ఈ సంవత్సరం 2019 ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేసి భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేయాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రూరల్ జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు గురువారం ఎస్సీ కార్పోరేషన్ ఇడికి వినతిపత్రంఅందజేశారు.

ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ ప్రతీ దళిత కుటుం బానికి ప్రభుత్వం రెండు ఎకరాల సాగుయోగ్యమైన భూమిని కొనుగోలు చేసి లబ్ధిదారునికి న్యాయం చేయాలన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ప్రతీ ఏటా ఇచ్చే రాయితీ రుణాలు ప్రతీ లబ్ధిదారుడికి రూ.5లక్షలకు యూనిట్ పెంచాలన్నారు. సబ్సిడి రూ.2.50లక్షలు చేయాలన్నారు. అప్పులు లబ్ధి దారుడు యూనిట్ పెట్టుకోగలుగుతాడని చెప్పారు. ప్రతీ ఏటా కేటాయించే కోటా ప్రతీ మండలానికి 1000 మంది లబ్ధిదారులను పెంచాలన్నారు. ప్రతీ ప్రైవేటు ప్రభుత్వ బ్యాంకర్ల దళితులకు ఎటువంటి ఆస్తి ఉద్యోగ స్యూరిటిలు లేకుండా లబ్ధిదారుడు అకౌంట్‌కు మంజూరు అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

దళితుల ప్రభుత్వ పోడు బంజరు భూములకు విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు.



ఎస్సీ కార్పోరేషన్ ఇడికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఐసిటి అకాడమీ, అవంతీ ఇంజినీరింగ్ కళాశాల మధ్య అవగాహన ఒప్పందం



భీమునిపట్నం : తగరపువలస లో వున్న అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఐసిటి అకాడమీకి అవంతి ఇంజ నీరింగ్ కళాశాల మధ్య అవగాహన ఒప్పదం కుదిరిందని అవంతీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎన్.వి.గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ సి టి అకాడమీ అనేది పరిశ్రమల యొక్క నైపుణ్య అవసరాలకు అనుగుణంగా ప్రారంభమైనదని అలాగే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ,స్టూడెంట్స్ స్కిల్ డెవలప్మెంట్, యూత్ సాదికారిత, ఇండస్ట్రీ ఇన్సిట్యూట్ ఇంటరాక్షన్, డిజిటల్ డిగ్రీ సాధికారత, మరియు పరిశోదనలు అండ్ పబ్లికేషన్స్ లలో శిక్షణ ఇస్తుందని. అన్నారు. ఐ.సి.టి పరిశ్రమలో ప్రముఖ సంస్థలు అయిన సాఫ్ట్ వేర్ అసోసియేషన్ లు నేషనల్ అసోసియేషన్ అఫ్ సాఫ్ట్ వేర్ అసోసియేషన్ కంపినీలు ఉన్నాయని అన్నారు.ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎన్.వి.గణేష్, వైస్ ప్రిన్సిపల్ ఎ. అర్జున్, డైరెక్టర్లు డాక్టర్ ఎ చంద్రశేఖర్, ఎస్.రాఘవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌టిసి డ్రైవర్ మరణానికి కారణమైన దివ్యపై చర్యలు తీసుకోండి

### అరకు ఎంపీ గొట్టేటి మాధవికి దళిత, ప్రజాసంఘాల ఐక్యవేదిక వినతి



విశాఖపట్నం : సింహాచలం ఆర్‌టిసి డిపోలో మానసిక వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న సిహెచ్. నాగేశ్వరరావు మరణానికి కారణమైన గత డిపోమేనేజర్ సిహెచ్.దివ్యను ఇంతవరకు అరెస్టు చేయలేదని, ఈ కేసులో న్యాయం చేయాలని అరకు ఎంపీ గొట్టేటి మాధవికి దళిత, ప్రజా సంఘాల ఐక్యవేదిక వినతిపత్రాన్ని అందజేశారు. నగరంలోని జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో దళిత, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కొత్తపల్లి వెంకటరమణ ఏపీఎస్‌ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధి ధర్మారావు, మృతుని భార్య సిహెచ్. అమ్మాజీలు ఎంపీని కలిసి జరిగిన అన్యాయాన్ని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఐపిసి 306 ఉన్నప్పటికీ విశాఖపట్నం పోలీసులు నేటికి ఏడు నెలలు కావస్తున్నా దివ్యను అరెస్ట్ చేయకపోవడం, ఏపీఎస్‌ఆర్టీసీ ఎం.డి. సురేంద్రబాబు శాఖపరమైన చర్యలు తీసుకోకుండా విజయనగరంలో పోస్టింగ్ ఇవ్వడం దారుణ మని ఎంపీకి తెలిపారు. ఇది చట్టవ్యతిరేకమైన చర్య క్రిమినల్ కేసులు దివ్యపై ఉన్నప్పటికీ పోస్టింగ్ ఇచ్చారని వివరించారు. తక్షణం పోస్టింగ్‌ను వెనక్కి తీసుకోడానికి చర్యలు చేపట్టాలని ఎంపీని కోరారు. హెచ్.దివ్యపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదంటే గత మినిస్టర్‌లకి కాసులు ఇచ్చిందా అనే అనుమానాలు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం దివ్యపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎంపీ మాధవి సానుకూలంగా స్పందించి సిహెచ్.నాగేశ్వరరావు మృతికేసులో తగిన న్యాయం జరిగేందుకు తనవంతు కృషిచేస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొత్తపల్లి వెంకటరమణ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని, హోమ్ మినిస్టర్‌ని కలిసి దివ్యకు కొమ్ముకాస్తున్న ఎపీఎస్‌ఆర్టీసీ ఎం.డి. విశాఖపట్నం పోలీస్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అమరావతిలో కలుస్తామని తెలిపారు.

## మార్కెట్‌లోకి టయోటా గ్లాంజా



మధురవాడ : మహా విశాఖ మారికవలస వద్దనున్న లీలా కృష్ణా టయోటా షోరూం లో ప్రముఖ కార్ల కంపెనీ టయోటా అందించిన సరికొత్త ఉత్పత్తిని టయోటా గ్లాంజా ను ప్రముఖ బాలీవుడ్, టాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక శర్మ , మిస్ మహారాష్ట్ర స్వాతి గడ్కర్ గురువారం మార్కెట్లోకి విడుదల చేశారు ఈ సందర్భంగా రాధా గ్రూప్ సీవోవో రంగ స్వామి మాట్లాడుతూ భారతదేశపు రహదారులకు సరితూగే విధంగా ప్రయాణికుల మనసును దోచేలా యువతను ఆకట్టుకునేలా సరికొత్త టెక్నాలజీతో ఎంతో అద్భుతమైన ఫీచర్స్ తో రెండు వేరియంట్లలో అందుబాటు ధరల్లో లభ్యమవుతుందని తెలిపారు. బాలీవుడ్ నటి ప్రియాంక శర్మ మాట్లాడుతూ భారతదేశపు అత్యుత్తమ కారును విశాఖపట్నంలో విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు యువతను ఇట్టే ఆకర్షించగలిగే ఈ మోడల్ కారును తనను ఎంతో ఆకట్టుకుందని తెలిపారు,

ఈ కార్యక్రమంలో రాధా గ్రూప్ మార్కెటింగ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ జక్కన్న, మార్కెటింగ్ విభాగం హెడ్ జయేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వుడా సెంట్రల్ పార్కును వైయస్సార్ పార్కుగా మార్చాలని ఎంపీకి వినతి పత్రం

భీమునిపట్నం : మహానేత రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాత జైలు రోడ్ లో ఉన్న స్థలంలో పార్క్ పెట్టాలనే ప్రతిపాదన చేసారని,తదనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆ పార్కు వైయస్సార్ సెంట్రల్ పార్క్ గా ప్రారంభించడం జరిగిందనీ ,తర్వాత ప్రభుత్వాలు వైయస్సార్ పేరు తొలగించి వుడా సెంట్రల్ పార్క్ గా పేరు మార్చారని జరిగిందనీ అన్నారు. ఈ విషయంపై ఎంపీ ఎంవి సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వుడా సెంట్రల్ పార్క్ ను వై ఎస్ ఆర్ పార్క్ గా మార్చడానికి కృషిచేయాలని స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు బసవ కృష్ణమూర్తి ఎం వి వి కార్యాలయంలో వినతి పత్రం అందజేసారు.

ఈ విషయం పై ఆయన సానుకూలంగా స్పందించి వై ఎస్ ఆర్ పార్క్ గా మార్చడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ నెట్వర్క్ సభ్యులు మహమ్మద్ ఇషాక్, కొయ్య రామకృష్ణ, మొకా వినయ్ బత్తుల నిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోర్టు వెంకన్నస్వామి కళ్యాణ మహోత్సవాలు



వన్‌టౌన్‌: విశాఖ శృంగ మని పర్వతంపై వేంచేసిన పోర్టు వెంకన్నస్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం సాయంత్రం శ్రీవారి కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

పెద్ద సంఖ్యలో భక్తులు కళ్యాణ వేడుకను తిలకించేందుకు విచ్చేశారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం చూసినంతనే కోటి జన్మల పుణ్య ఫలం లభించిందని పరవశించిపోయారు.

ఉదయం నాలుగు గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. సాయంత్రం ఎదురు సన్నాహాలు, కొట్నాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

కస్తూరి ఉమాపతిరావు, వేల్పూరి రాజ్ కుమార్ దంపతుల విరాళాలపై వచ్చిన వడ్డీతో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణ అధికారి బండారు ప్రసాద్ తెలిపారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లి రమేష్, కర్తలు సరస్వతీ రాణి రమణ రావు కే లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

విజయనగరం : పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరూ మొక్కలునాటి భావితరాలకు పచ్చని చెట్లను అందిద్దామని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. రాజన్నబడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం పురపాలక పాఠశాలల విద్యార్ధులకు పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల విద్యాదశ నుండే విద్యార్ధుల్లో పర్యావరణంపై అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులు మొక్కల ఆవశ్యకతను విద్యార్ధులకు వివరించారు. పాఠశాల ఆవరణలో మొక్కలను విద్యార్ధినీ, విద్యార్ధులతో నాటించడంతో పాటు వాటిని సంరక్షించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ మొక్కలు మనిషికి కావాల్సిన ఆక్షిజన్, నీడను ఇస్తాయని వాటిని విరివిగా నాటి, భవిష్యత్ తరాలకు అందిద్దామన్నారు. నేడు డబ్బులు ఇచ్చి శుభ్రమైన త్రాగునీరు కొనుక్కొనే పరిస్థితులు వచ్చాయని, అలాగే ఆక్షిజన్ కొనుక్కొనే పరిస్థితి రాకుండా మొక్కలను పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేసి, భావితరాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పరిసరాలను పచ్చదనంతో నింపి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందేలా చూడాలన్నారు. వర్షాకాలం వస్తున్నందున ప్రతీఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రతీఒక్కరూ ప్రకృతితో అనుబంధాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు, విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్ మెంట్ అధికారికి సత్కారం

విజయనగరంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారిగా పనిచేసి విశాఖకు బదిలీఅయిన టి.చాముండేశ్వరరావును అలయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ ఛైర్మన్ సముద్రాల గురుప్రసాద్, స్టూడెంట్స్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు పూడి కిరణ్‌కుమార్‌లు ఘనంగా సత్కరించారు. 2017 జూలైలో జిల్లాకు బదిలీపై వచ్చి ఈ రెండేళ్లలో 20 జాబ్ మేళాలను విజయవంతంగా నిర్వహించామని, 6 వేల మంది నిరుద్యోగాలకు ఉపాధి కల్పించామని, 31 నిరుద్యోగ యువత శిక్షణా కేంద్రంలలో 12 వేల మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, 27 డిగ్రీ కాలేజీలలో జాబ్ మేళాల ద్వారా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో 500 మందికి ఉద్యోగాలు లభించేలా చేసామని 2018లో మహా జాబ్ మేళా 10 వేల మందితో నిర్వహించగా 2200 మంది యువత ఉద్యోగాలులో చేరారని, తనకు విజయనగరం జిల్లాలో పనిచేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఈ సందర్భంగా చాముండేశ్వరరావు అన్నారు.

## కో-ఆపరేటివ్ సొసైటీ కార్మికుల అత్యవసర సమావేశం



ములగాడ: హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఆపరేటివ్ సొసైటీ కార్మికులు గురువారం రామకృష్ణాపురం పెట్రోల్ బంకు వద్ద కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో కో-ఆపరేటివ్ సొసైటీ కార్మిక నాయకులు నూనెల వెంకటరమణ మాట్లాడుతూ కో-ఆపరేటివ్ సొసైటీ అధికారి రాజశేఖర్ బుధవారం ఏర్పాటుచేసిన జనరల్ బాడీ సమావేశంలో మా కార్మికులందరూ వ్యతిరేకిస్తున్నామని గతంలో ఈ సొసైటీలో కుంభకోణం చేసిన వ్యక్తులకు సహకరిస్తూ మరల అదే వ్యక్తులతో ఇటువంటి సభలో ఏర్పాటు చేసి సంబంధంలేని వ్యక్తులకు పిలిచి వారితో సంప్రదింపులు జరపడం ఎంతవరకు సమంజసమని కో-ఆపరేటివ్ సొసైటీ కార్మికులకు వేతనాలు కూడా అన్యాయం చేస్తూ రాజశేఖర్ దారుణాలకు ఒడిగడుతున్నారు అతని పద్ధతులే మార్చుకోకపోతే ఈ సమస్యను మరింత ఉధృతం చేసి కార్మికులకు న్యాయం జరిగే విధంగా పోరాడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధిక శాతం సొసైటీ కార్మికులు పాల్గొన్నారు.

## యలమంచిలిలో ఇండియన్ ఆర్మి జవాన్ అనుమానాస్పద మృతి



యలమంచిలి, మున్సిపాలిటీ ఎరియా కొత్తపేటలో కుంచవారి వీధిలో గురువారం తెల్లవారు జామున అనుమానస్పద స్థితిలో ఇండియాన్ ఆర్మికి చెందిన జవాన్ నిరిగినీడి లక్ష్మీనరసింగరావు మృతి చెందాడు. దీనిపై మృతుని తల్లి రాజ్యలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనికి సంబంధించిన యలమంచిలి టౌన్ ఇన్‌చార్జీ ఎస్ఐ సంతోష్ ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. గుజరాత్‌లో విధులు నిర్వహిస్తున్న మృతుడు లక్ష్మీనరసింగరావు జమ్ముకాశ్మీర్‌కు బదిలీ అయ్యాడు. ఈ బదిలీలో పదిరోజుల సెలవుపై స్వగ్రామం యలమంచిలి వచ్చాడు. సెలవు ముగించుకుని రెండు రోజుల్లో విధులకు హాజరు కావలసిన లక్ష్మీనరసింగరావు జీవితం ముగిసిపోవడం అనుమానస్పదం కావడంతో తల్లి రాజ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వివరించారు. వివిధ కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం వచ్చిన రిపోర్టుతో పూర్తిస్థాయి కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పర్వత శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం పై నియోజకవర్గంలో సంబరాలు



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయడంతో నియోజకవర్గంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు స్వీట్లు పంచి ఎంతో ఘనంగా సంబరాలు జరుపుకొన్నారు.అయితే 2014 ఎన్నికల్లోపర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి అసెంబ్లీకి వెళ్తారని ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు ఎదురు చూశారు.కానీ ఆనాడు పరాజయం అవ్వడంతో నియోజకవర్గ ప్రజల ఆశలు నిరాశగా మిగిలాయి. కానీ ఇప్పుడు 2019 ఎన్నికల్లో మేము మీ వెంటే ఉన్నామంటూ ఒక ధైర్యం ఏర్పరచి పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ కి నియోజకవర్గ ప్రజలు మద్దతు పలికారు.అయితే ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రజాసంకల్ప యాత్రలో పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ ఎప్పటికప్పుడు నియోజకవర్గ ప్రజలను సందర్శిస్తూ వారి కష్టాల్లోనూ. సంతోషాలలోనూ పాలుపంచుకొంటూ తన ఆనందాన్ని ప్రజలకు పంచుతూ నియోజకవర్గ ప్రజల అండదండలతో ప్రత్తిపాడు శాసన సభ్యునిగా ఎన్నికై బుధవారం అసెంబ్లీలో మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేశారు.గత పది సంవత్సరాల నుంచి పర్వత ప్రసాద్ విజయానికి తోడ్పడిన నియోజకవర్గ ప్రజలు అందరూ ప్రతీ గ్రామంలోనూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకొన్నారు.

## సత్య దేవుణ్ణి దర్శించుకున్న పంజాబ్ సమర యోధుడు.....

*మానవ హక్కులు ధర్మం కోసం పోరాడుతున్న సమరయోధుడు...*

*పంజాబ్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర*



అన్నవరం.......తూ.గో.జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో రత్నగిరి కొండపై వెలిసిన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారిని జస్ బీర్ సింగ్ కాల్స(41)అనే పంజాబు యువకుడు గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా తాను పంజాబ్ గ్రామస్తుడు అని,మానవ హక్కులు ధర్మం కోసం తాను పంజాబ్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేపట్టానని చెప్పాడు.అయితే తాను డిసెంబరు లో పంజాబ్ లో బయలుదేరానని, ప్రతి హిందూ దేవాలయాన్ని దర్శించుకుంటూ అన్నవరం చేరానుఅని చెప్పాడు.మరో నాలుగు నెలల్లో కన్యాకుమారి వెళ్తానని చెప్పారు.

## ఘనంగా శ్రీ మరిడిమాంబ అమ్మవారి ముగింపు మహోత్సవాలు



ములగాడ: జీవీఎంసీ 45 వార్డు పరిధిలో గల సింధియా కాలనీలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి మహోత్సవాలు మరిడిమాంబ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు గురువారం ముగింపు మహోత్సవాలు సందర్భంగా తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ప్రత్యేకంగా అమ్మవారికి షిప్ యార్డ్ గేటు వద్ద ఉన్న పుట్ట మన్ను జి ఆర్ కే గ్రూప్ ఆఫ్ అధినేత రవికుమార్ చేతుల మీదగా పుట్ట బంగారం తీసుకొని అమ్మ వారి ఘటాలతో పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొనివెళ్ళారు అనంతరం మధ్యాహ్నం మరిడిమాంబ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమం చేపట్టి భక్తులకు ప్రసాదం పంచిపెట్టారు సాయంత్రం అంగరంగ వైభవంగా అమ్మవారిని అలంకరించి భక్తులకు కనువిందు కలిగించే వారు చివరి రోజు ముగింపు దినోత్సవం సందర్భంగా మరిడిమాంబ కమిటీ సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో షిప్ యార్డ్ అధికారులు కాలనీవాసులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రణాళికాబద్ధంగా నీటిని సరఫరా చేయండి

### : కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విజయనగరం : పట్టణంలో కొళాయిలు ద్వారా త్రాగునీటిని ప్రణాళికాబద్దంగా సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ వాటర్‌వర్క్స్ సిబ్బందికి సూచించారు. పట్టణంలోని వాటర్‌ట్యాంకులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వార్డులకు వ్యత్యాసాలు లేకుండా నీటి సరఫరా చేయాలని సూచించారు. అలాగే ప్రతీరోజు ఉదయం 5.30 నిమిషాల నుండి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ప్రారంభం కావాలన్నారు. ఏఏ ప్రాంతానికి ట్యాంకర్లను పంపిస్తున్నారో రిజిస్ట్రార్‌లో నమోదు చేయాలని సూచించారు. సురక్షిత త్రాగునీరు అందించడానికి క్లోరినేషన్‌తో పాటు ఓవర్‌హెడ్ ట్యాంక్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. క్లోరినేషన్ చేసే ఫొటోలు, ట్యాంక్స్‌ను శుభ్రం చేసే ఫొటోలను తనకు వాట్సాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సరఫరా అవుతున్న త్రాగునీటిలో నాణ్యతా ప్రమాణాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ త్రాగునీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత పురపాలక సంఘంపై ఉందన్నారు. అలాగే చెరువులో నీటిని ట్యాంకర్ల ద్వారా మొక్కలకు సరఫరా చేయాలని సూచించారు.

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణ పోలీసుశాఖ సహకారమే

### : జిల్లా కలెక్టరు ఎం. హరి జవహర్‌లాల్



విజయనగరం: జిల్లా ఎస్పీగా పనిచేసి బదిలీ పై వెళ్తున్న ఎఆర్. దామోదర్ గారికి విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఘనంగా సన్మానించింది. విజయనగరం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండులో బుధవారం జరిగిన వీడ్కోలు కార్యక్రమానికి జిల్లా కలెక్టరు ఎం. హరి జవహర్‌లాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ఎం.హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ - జిల్లా ఎస్పీగా ఎ.ఆర్.దామోదర్ బాధ్యతలు చేపట్టినపుడు, ఎన్నికల నిర్వహణకుకొద్ది సమయం మాత్రమే ఉన్నందున ఎన్నికల నిర్వహణ ఎలా చేస్తామోనన్న భయం తనలో ఉండేదని, అయితే ఎస్పీ దామోదర్‌తో కొన్ని ఎన్నికల సమావేశాలకు హాజరుకావడం, సమస్యాత్మక గ్రామాల్లో సభలు నిర్వహించడంచూసిన తరువాత జిల్లాకు సమర్ధవంతమైన అధికారే వచ్చారు, . బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే జిల్లాలో అన్ని ప్రాంతాలను సందర్శించి, మంచి అవగాహన పెంచుకున్నారన్నారు. జిల్లాలో ఎటువంటి చిన్న సంఘటన జరకుండా, శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎస్పీ దామోదర్ మరియు పోలీసుశాఖ పాత్ర మరువలేనిదన్నారు. తాను పెద్ద చెరువు శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టినపుడు పోలీసు యంత్రాంగం మొత్తాన్ని సేవా కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయడంలోనే ఆయన సేవా భావం వెల్లడయ్యిందన్నారు. జాయింట్ కలెక్టరు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలతోసహా ఎక్కడా చిన్న సంఘటన జరకుండా ఎన్నికలను నిర్వహించడం ఆయన పనితీరుకు దర్శనమన్నారు.జాయింట్ కలెక్టరూ2 సీతా రామారావు మాట్లాడుతూ రెవెన్యూ, పోలీసుశాఖలు ఇంత చక్కగా సమన్వయం చేసుకొంటూ పనిచేయడం తన సర్వీసులో ఎక్కడా చూడలేదని, ఒఎస్‌డి జె. రామ్మోహనరావు మాట్లాడుతూ పార్వతీపురం ఎఎస్పీ డా॥ సుమిత్ గరుడ్, బొబ్బిలి ఎఎస్పీ గౌతమీ శాలీ, డిఆర్వో జె. వెంకట్రావు, అగ్నిమాపకాధికారి అవినాష్ జయసింహ, ప్రముఖ న్యాయవాది ఎస్ఎస్ఎస్ఎస్‌ల రాజు, ఎస్బీ డిఎస్పీ సి.ఎం. నాయుడు ప్రసంగించారు. చివరలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రసంగించారు. అనంతరం,ఎస్పీ ఎ.ఆర్.దామోదర్‌ను పూలజమాలలు, పుష్పగుచ్ఛంలు, శాలువలు, జ్ఞాపికలుతో సన్మానించారు. అనంతరం ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ - తనకు అప్పగించిన బాధ్యతలను జిల్లాలో అందరి సహకారంతో సమర్ధవంతంగా నిర్వహించగలిగానని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్వో జె. రామ్మోహనరావు, అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఒఎస్‌డిజె.రామ్మోహనరావు, విజయనగరం డిఎస్పీ డి. సూర్య శ్రావణ్ కుమార్, బొబ్బిలి ఎఎస్పీ గౌతమీ శాలీ, పార్వతీపురం ఎఎస్పీ సుమిత్ గరుడ్, ఎస్‌బి డిఎస్పీ సి. మురళీ నాయుడు, ట్రాఫిక్ డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీలు బి. మోహన రావు, సిహెచ్. పాపారావు, సిసిఎస్ డిఎస్పీ జె. పాపారావు, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, పిటిసి వైస్ ప్రిన్సిపాల్ మెహర్‌బాబా, న్యాయవాది నాలుగెస్సల రాజు, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, కమ్యూనికేషన్ అధికారులు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించండి

విజయనగరం : పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే గాలి, నీరు, ఆహారం కూడా సురక్షితంగా ఉంటాయని, తద్వారా ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. రోజువారి తనిఖీల్లో భాగంగా గురువారం పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీరోజు ఇంటింటికి వచ్చి పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరిస్తున్నారో లేదో అని ఆరా తీశారు. రోడ్లపై, ఇళ్ల మధ్యలో పశువులను కట్టవద్దని సూచించారు. అలాగే చెత్తా చెదారాలను రోడ్లు, కాలువల్లో వేయకుండా పురపాలక వాహనాలకు అందజేయాలని సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని రోగాల భారినపడకుండా ప్రజలందరూ ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరిబోండాలు, గుబురుగా పెరిగిన పిచ్చిమొక్కలు, నిల్వ ఉన్న వాడుకనీరు ఉంటే దోమల వ్యాప్తికి అవకాశం ఉంటుందన్నారు. దోమల కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు సంక్రమిస్తాయన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అంటురోగాలకు దూరంగా ఉండవచ్చునన్నారు. పరిసరాల పరిశుభ్రతను ముఖ్య బాధ్యతగా ప్రతీఒక్కరూ భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పోస్టింగు ఆర్డర్లు

విజయనగరం : ప్రభుత్వ శాఖల్లో 11 మంది దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు.

బుధవారం రాత్రి తన చాంబర్‌లఅఓ వారి కి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018 స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ కింద బ్యాక్‌లాగ్ ఖాళీలలో నాల్గవ తరగతి , ఇతర కేటగిరీల పోస్టులలో దివ్యాంగులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యోగార్ధులు అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీగా పనిచేయాలన్నారు. కార్యాలయపు విధుల్లో మంచి నైపుణ్యం సంపాదించి సేవలు అందించాలన్నారు. ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డ్‌నేట్‌గా తామరకండి ప్రసాద్, టిటిపిఆర్ సర్కిల్ ఎస్ఇ ఆఫీస్‌లో విశాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు ఆయుష్ శాఖలో హోమియో కంపౌండర్‌గా డ& అప్పలనాయుడు, ఆయుర్వేద కాంపౌండర్‌గా సరిత శ్రీనివాసరావు,నర్సింగా వంగల అప్పలాచారి, స్వీపర్ కమ్ స్కావెంజర్‌గా పిల్లా బాబాజీలను నియమించడం జరిగింది.

# ఉద్యోగుల ఈఎస్ఐ కంట్రిబ్యూషన్ భారీగా తగ్గింపు

## 4 కోట్ల మందికి ప్రయోజనం



న్యూఢిల్లీ : మోడీ 2.0 సర్కార్ వేతన జీవులకు భారీ ఊరట కలిగించింది. ఈఎస్ఐలో ఉద్యోగుల నుంచి చెల్లించే మొత్తాన్ని తగ్గిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. దీంతో దాదాపు 4 కోట్ల ఉద్యోగులకు మేలు జరగనుంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు బడుగు వేతనజీవుల పాలిట కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. దీనిపై ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల హర్షం వ్యక్తంచేస్తున్నాయి. భారీ తగ్గింపు .. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే మోడీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే వేతన జీవులకు ఉపశమనం కలిగించేలా తొలి చర్య చేపట్టింది. రూ.21 వేల లోపు ఉద్యోగులకు ఈఎస్ఐ కంట్రిబ్యూషన్ భారీగా తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగం చేసే పురుషులు తమ ఈఎస్ఐ చెల్లింపులను 4.75 శాతం నుంచి 3.25 శాతానికి తగ్గించారు. అదే మహిళల విషయానికొస్తే 1.75 శాతం నుంచి 0.75 శాతానికి తగ్గించారు. మొత్తంగా 6.5 శాతం నుంచి 4 శాతం వరకు ఉద్యోగాలకు మేలు జరుగుతుంది. ఈ కంట్రిబ్యూషన్ వచ్చేనెల 1 నుంచి అమలవుతుందని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో 3.6 కోట్ల మంది ఉద్యోగులు, 12.85 లక్షల మంది మహిళ ఉద్యోగులకు మేలు జరుగుతుందని వివరించింది. కొత్తవారికి కూడా ... ఈ కొత్త విధానం ఇప్పుడున్న ఉద్యోగులకు .. ఈఎస్ఐ పరిధిలోకి వచ్చే ఎంప్లాయిస్‌కు కూడా వర్తిస్తుందని తెలిపింది. దీంతో సులభ వాణిజ్య తరహా పరిశ్రమలకు మరింత మేలు జరుగుతుందని కేంద్రం అంచనా వేసింది. ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సురెన్స్ యాక్ట్ 1948 ప్రకారం ఉద్యోగులకు ప్రయోజనం కలిగించినట్టు వివరించింది. ఈ చట్టం కింద ఉద్యోగులకు వైద్యం, నగదు, మహిళలైతే మెటర్నిటీ, ప్రమాదం జరిగితే డిసెబిలిటీ కింద ప్రయోజనాలు కల్పిస్తారు. అంతేకాదు ఉద్యోగులు ఈఎస్ఐ కింద కొంత నగదు జమచేస్తుండగా .. కంపెనీ మరికొంత డబ్బులు డిపాజిట్ చేస్తోంది. ఆ రెండింటినీ కలిపి ఉద్యోగులకు అందజేస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాదు ఉద్యోగుల ఈఎస్ఐ పరిమితి జీతాన్ని కూడా రూ.15 వేల నుంచి రూ.21 వేలకు పెంచినట్టు స్పష్టంచేసింది. అంటే రూ.21 వేల జీతం ఉన్నవారు కూడా ఈఎస్ఐ పరిధిలోకి వస్తారు. వారి నగదు కట్ చేసి .. హెల్త్ కార్డు అందజేస్తారు.

# టిక్‌టాక్ ఎంత పనిచేసింది.. వీడియోలు వద్దన్నందుకు...

పెరంబళూర్ : టిక్‌టాక్. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ అలరిస్తున్న యాప్. ఇందులో షార్ట్ వీడియోలు పోస్ట్ చేస్తూ ఎంతో మంది సెలబ్రిటీలుగా మారారు. అయితే ఇదంతా నాణేనికి ఒకవైపైతే.. టిక్‌టాక్ వ్యసనంగా మారడంతో కొన్ని కాపురాలు కూలిపోతున్నాయి. భార్య టిక్‌టాక్ చేస్తోందని ఈ మధ్యే ఓ భర్త ఆమెను హత్య చేశాడు. ఈ ఘటన మరువక ముందే తమిళనాడులో మరో ఘోరం జరిగింది. పిల్లల్ని పట్టించుకోకుండా టిక్‌టాక్ వీడియోలు చేస్తున్న భార్యను భర్త మందలించడంతో మనస్థాపానికి గురైన మహిళ ఆత్మహత్య చేసుకుంది. సూసైడ్ చేసుకుంటూ వీడియో తీసి దాన్ని టిక్‌టాక్‌లో అప్‌లోడ్ చేయడం సంచలనంగా మారింది. తమిళనాడులోని అరియలూరు జిల్లా సెందురైలోని వంగారం గ్రామానికి చెందిన అనితకు కొన్నేళ్ల క్రితం పళనివేలుతో వివాహమైంది. వీరికి ఓ పాప, బాబు ఉన్నారు. పళనివేలు సింగపూర్‌లో ఉద్యోగం చేస్తుండగా.. అనిత పిల్లలతో కలిసి పెరంబళూరులో ఉంటోంది. కొన్నాళ్ల క్రితం టిక్‌టాక్ గురించి తెలియడంతో అనిత టైం పాస్ కోసం వీడియోలు మొదలుపెట్టింది. అయితే రోజులు గడిచేకొద్దీ అది కాస్తా వ్యసనంగా మారింది. వ్యసనంగా మారడంతో అనిత డ్యాన్సులు చేస్తూ, పాటలు పాడుతూ రకరకాల మేకప్‌లు వేసుకుంటూ ఇలా రకరకాల వీడియోలు టిక్ టాక్‌లో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. టిక్‌టాక్ మాయలో పడి పిల్లలను పట్టించుకోవడం మానేసింది. కొన్ని రోజుల క్రితం అనిత కూతురు కిందపడటంతో గాయాలయ్యాయి. అయినా ఆ విషయం పట్టించుకోని ఆమె చిన్నారిని హాస్పిటల్‌కు తీసుకెళ్లకుండా టిక్‌టాక్ వీడియోలు చేసుకుంది. బంధువులు ఈ విషయాన్ని అనిత భర్త పళనివేలుకి ఫోన్ చేసి చెప్పారు. భర్త మందలించాడని అనిత వ్యవహారం శ్రుతిమించడంతో పళనివేలు ఫోన్ చేసి భార్యను గట్టిగా మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన అనిత ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది.

దాన్ని కూడా వీడియో తీసి టిక్‌టాక్‌లో పోస్ట్ చేసింది. విషయం తెలిసి స్థానికులు ఆమెను దగ్గరలోని హాస్పిటల్‌కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ అనిత మ ృతి చెందింది.

# గన్‌తో బెదిరించి అక్కాచెల్లెళ్లపై గ్యాంగ్ రేప్

ముజఫర్ నగర్ : ఉత్తర్‌ప్రదేశ్‌లో మరో దారుణం జరిగింది. ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నా మహిళలు, బాలికలపై ఆక ృత్యాలకు అడ్డుకట్టపడటం లేదు. తాజాగా ముజఫర్‌నగర్‌లో అక్కాచెల్లెళ్లపై కన్నేసిన నలుగురు కామాంధులు సామూహిక అత్యాచారం చేశారు. గన్‌తో బెదిరించి ఆక ృత్యానికి పాల్పడ్డారు. ముజఫర్‌నగర్‌లోని కస్వేరా గ్రామానికి చెందిన 13, 15 ఏళ్ల వయసుగల బాలికలు మంగళవారం సాయంత్రం చెరకుతోటలో పనిచేస్తున్న తల్లి వద్దకు బయలు దేరారు. దారిలో కాపుకాచిన నలుగురు దుర్మార్గులు ఆ అక్కాచెల్లెళ్లను అటకాయించారు. గన్‌తో వారిని బెదిరించి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాలికలు ఏడ్చినా, సాయం కోసం అరిచినా గన్‌తో కాల్చి చంపేస్తామని బెదిరించారు. కామాంధుల బారి నుంచి తప్పించుకున్న బాధితురాళ్లు ఇంటికి చేరుకుని తల్లిదండ్రులకు జరిగిన సంగతి చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇదిలా ఉంటే యూపీలోని సీతాపూర్ జిల్లాలోనూ ఇలాంటి దారుణం జరిగింది. తొమ్మిదేళ్ల చిన్నారిపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదుచేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకునేందుకు ప్రత్యేక బ ృందాలు ఏర్పాటు చేశారు. బాలికను మెడికల్ టెస్ట్ చేసిన అనంతరం రిపోర్టు ఆధారంగా ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో గత కొన్ని వారాలుగా మైనర్లపై రేప్ ఘటనలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో సీఎం యోగి ఆదిత్యనాథ్ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోలింగ్ పెంచాలని ఆదేశాలు జారీ చేశారు.

### చేయమన్నాడు.. అందుకే చేశా..

# వల్గర్ ఏముంది.. క్లియారా అద్వానీ



బాలీవుడ్‌లోనే కాదు.. దక్షిణాదిలోనూ అందాల భామ కియారా అద్వానీ టాప్ హీరోయిన్‌గా ముద్ర వేసుకొన్నది. ఎంఎస్ ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీతో సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగమ్మ కెరీర్ ప్రస్తుతం టాప్ గేర్‌లో దూసుకెళ్తున్నది. తెలుగులో భరత్ అనే నేను, వినయ విధేయ రామ చిత్రాల్లో ప్రేక్షకులను ఆకట్టుకొన్నది. కేవలం సినిమాలకే పరిమితంగా కాకుండా వెబ్ సిరీస్‌ల్లోనూ నటిస్తున్నది. ఆమె నటించిన వెబ్ సిరీస్‌లు సెన్సేషనల్‌గా మారాయి. ఇటీవల కియారా మీడియాతో మాట్లాడుతూ.. తన కెరీర్‌లోని కీలక విషయాలను వెల్లడించారు. ఆమె ఏమన్నారంటే.. కరణ్ జోహర్ నా గురువు నా సినీ కెరీర్ ఈ రేంజ్‌లో ఉందంటే.. అందుకు కారణం బాలీవుడ్ దర్శక, నిర్మాత కరణ్ జోహర్. ఆయనను నేను గురువుగా భావిస్తాను. అద్భుతమైన పాత్రలు ఇచ్చిన నా కెరీర్‌ను మలుపుతిప్పారు. అతను ఏదైనా సలహా ఇస్తే.. చాలా సీరియస్‌గా ఆలోచిస్తాను. దానిని పాటిస్తాను కూడా. అతను చెప్పేది నచ్చకపోతే ముఖం మీదే చెప్పేస్తాను. నచ్చలేదని చెబితే సానుకూలంగా వింటాడు. అతనిలో ఇగో లేకపోవడం నాకు బాగా నచ్చింది అని కియారా అన్నారు. లస్ట్ స్టోరీస్‌లో హస్తప్రయోగం లస్ట్ స్టోరీస్ అనే వెబ్ సీరిస్‌లో హస్తప్రయోగం సీన్ వివాదం కావడంపై స్పందించారు. స్క్రిప్టు డిమాండ్ మేరకు చాలా నిజాయితీగా చేయాల్సి వచ్చింది. ఆ సీన్ చెప్పినప్పుడు నాకు ఎలాంటి ఆందోళన కలుగలేదు. కరణ్ జోహర్ ఆ సీన్ ఎంత స ృజనాత్మకంగా తీస్తాడో అనే విషయం నాకు తెలుసు కాబట్టి పెద్దగా దాని గురించి ఆలోచించలేదు. తెర మీద హస్త ప్రయోగం సీన్ చూసినప్పుడు వల్గర్‌గా అనిపించలేదు అని కియారా తెలిపారు. అమాయకత్వంతో కూడిన పాత్ర కావడంతో లస్ట్ స్టోరీస్‌లో అమాయకత్వంతో కూడిన పాత్రపై సానుభూతి పెరిగింది. అందుకే హస్త ప్రయోగం సీన్‌లో అశ్లీలత ఏదీ కనిపించలేదు. ఒకవేళ ఆ సీన్ నచ్చకపోతే సోషల్ మీడియాలో మీమ్స్ విపరీతంగా వచ్చేవి. కానీ ఇప్పటి వరకు అలాంటివి కనిపించలేదు. ఈ సీన్ చేయడానికి ముందు నా తల్లిదండ్రులకు చెప్పాను. ఎందుకంటే హఠాత్తుగా చూసి వాళ్లు షాక్ తినకూడదని అంతా చెప్పేశాను అని కియారా వెల్లడించారు. . ఫలానా అనే ముద్ర పడలేదు నా కెరీర్ సవ్యంగా సాగడం ఆనందంగా ఉంది. కెరీర్ ఆరంభంలో ఒకే రకమైన పాత్రలు లభించకపోవడం నా అద ృష్టంగా భావిస్తాను. నా డ్రస్సింగ్, వేషధారణ చూసి నన్ను అందరూ గ్లామరస్ అనుకొంటారు. కానీ నేను వేసిన పాత్రలకు, నా అందానికి సంబంధం లేదు. నేను ఫలానా పాత్రలకే సరిపోతారనే ముద్ర వేయకపోవడం లక్కీగా భావిస్తా. నాకు అదే కొండంత అండ అని భావిస్తాను అని కియారా చెప్పింది.

# చిత్రభాను

# ఆరు గంటలు.. 25మిలియన్ వ్యూస్!



'వీళ్లంతా ఎవరు' అని శ్రద్ధాకపూర్ అడిగితే, 'ఫ్యాన్స్.. డైహార్డ్ ఫ్యాన్స్' అని 'సాహెూ' టీజర్‌లో చెప్పుకొచ్చాడు మన 'డార్లింగ్' ప్రభాస్. మరి ప్రభాస్ ఫ్యాన్స్ అంటే ఇంతేనేమో! టీజర్ విడుదలైన ఆరు గంటల్లోనే 25 మిలియన్ల డిజిటల్ వ్యూస్(అన్ని భాషల్లో) సంపాదించింది.

ఈ ఒక్క ఉదాహరణ చాలు 'సాహెూ' కోసం అభిమానులు ఎంతలా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి. సుజీత్ దర్శకత్వంలో ప్రభాస్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. శ్రద్ధాకపూర్ కథానాయిక. గురువారం తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదలైన 'సాహెూ' టీజర్‌కు విశేష స్పందన వస్తోంది. టీజర్‌ను చూసిన వారందరూ 'అద్భుతం' అంటూ మెచ్చుకుంటున్నారు. మరోసారి తెలుగు సినిమా స్థాయిని పెంచే చిత్రంలో 'డార్లింగ్' ప్రభాస్ నటించారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా తెగ పొగిడేస్తున్నారు. యాక్షన్ సన్నివేశాలకు మంత్ర ముగ్ధులైపోతున్నారు. తెలుగులో ఇప్పటికే 5.1మిలియన్ వ్యూస్ దాటగా, తమిళ్ 3.5 మిలియన్లు, మలయాళం 4.25లక్షలు, ఇక హిందీ 6.2మిలియన్ల డిజిటల్ వ్యూస్ దాటి సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతుంది. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. జిబ్రాన్ నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న 'సాహెూ' స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రొమాన్స్ విశ్వరూపం చూపించిన నాగార్జున!



టాలీవుడ్ కింగ్ నాగార్జున త్వరలో తనలోని అసలు సిసలైన మన్మధుడిని చూపిస్తూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. నాగ్ లేటెస్ట్ మూవీ 'మన్మధుడు 2' విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్ల జోరు పెంచారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేశారు. నీకు షెట్టర్లు దించేసి దుకాణం మూసే వయసొచ్చింది. ఈ వయసులో మీకు పెళ్లేంటి? ఎండి పోయిన చెట్టకు నీళ్లు పోస్తే మళ్లీ పూలు పూస్తాయా? పిల్లలకు కోచింగ్ ఇవ్వాల్సిన టైమ్ లో నువ్వు బ్యాటింగ్ దిగుతున్నావేంటి? అంటూ నాగార్జునను ఉద్దేశించి పంచ్ డైలాగులు టీజర్లో కిర్రార్ అనేలా ఉన్నాయి. ఏదైనా జరుగాల్సిన వయసులో జరిగితేనే బావుంటుంది. అది కూడా.... నువ్వు ఇంకా వర్జినే కదరా? అంటూ ఈ మన్మధుడుని టార్గెట్ చేస్తూ ఈ టీజర్ చిత్రీకరించారు. అయితే టీజర్ చివర్లో ట్విస్ట్ ఇస్తూ 'ఐ డోంట్ ఫాల్ ఇన్ లవ్, ఓన్లీ మేక్ ఇన్ లవ్' అంటూ నాగార్జున తన రొమాంటిక్ విశ్వరూపం చూపించారు.

ఆరోగ్యకరమైన కామెడీతో.. పూర్తి వినోదాత్మకంగా

ఆరోగ్యకరమైన కామెడీతో.. పూర్తి వినోదాత్మకంగా

ఆరోగ్యకరమైన కామెడీతో.. పూర్తి వినోదాత్మకంగా సాగిన ఈ టీజర్ సినిమాపై అంచనాలు మరింత పెంచింది. టీజరే ఈ స్థాయిలో ఉందంటే సినిమా ఎలా ఉంటుందో అనే ఆసక్తి జనాల్లో రేకెత్తించడంలో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ సక్సెస్ అయ్యాడు. నాగార్జున కెరీర్లో 'మన్మధుడు' సినిమాకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమా తర్వాతే ఆయన టాలీవుడ్ మన్మధుడిగా పాపులర్ అయ్యారు. తర్వాత ఎన్ని హిట్ సినిమాలు వచ్చినా మన్మధుడిలో ఏదో మిస్సవుతున్నామనే ఫీలింగ్ అలాగే ఉంది. ఇన్నాళ్లకు మళ్లీ అభిమానుల అంచనాలను అందుకునే స్థాయిలో 'మన్మధుడు 2' మూవీ ఉండబోతోందని తెలుస్తోంది.





# ఆర్కియాలజీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తా

## ముత్తంశెట్టి శ్రీనివాస్

## బాధ్యతలు స్వీకరించిన ధర్మాన, బాలినేని, అవంతి



అమరావతి: ముగ్గురు ఏపీ మంత్రులు గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఏపీ రోడ్లు భవనాల శాఖమంత్రి ధర్మాన కృష్ణదాస్ సచివాలయం ఐదోబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో అడుగుపెట్టారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్డీబీ ప్రాజెక్టుకు సంబంధించిన దస్త్రంపై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.6,400 కోట్లతో రెండేళ్లలో అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం పూర్తి చేస్తామని, దుర్గగుడి పైవంతెన నిర్మాణం డిసెంబరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ జగన్ పాలన చేస్తున్నారు. సీఎం సూచనల మేరకు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటా అని ధర్మాన తెలిపారు.

**పీపీఏలను సమీక్షిస్తాం: బాలినేని**

సచివాలయం రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వన్యప్రాణి సంరక్షణకు సంబంధించిన రెండు కమిటీల నియామకం దస్త్రంపై తొలిసంతకం చేశారు. ఈసందర్భంగా మంత్రి బాలినేని మాట్లాడుతూ.. గతంలో వైఎస్, ఇప్పుడు ఆయన తనయుడి వద్ద మంత్రిగా పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. పగటి పూట రైతులకు విద్యుత్ సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా రైతులకు ఇచ్చే విద్యుత్ రాయితీని పొడిగిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని పేర్కొన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికడతామని, ఐదు వేల టన్నుల ఎర్రచందనం వేలం వేయడానికి సిద్ధంగా ఉందన్నారు. పీపీఏలను సమీక్షిస్తాం. కేంద్రం సమీక్షించవద్దన్న విషయాన్ని ప్రధాని దృష్టికి జగన్ తీసుకెళ్లారు. తప్పులుంటే సమీక్షిస్తామని ప్రధాని సీఎం జగన్ వివరించారు అని బాలినేని తెలిపారు.

**ఆర్కియాలజీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తా: అవంతి**

సచివాలయం మూడో బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో పర్యాటకశాఖామంత్రి అవంతి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. పర్యాటక కార్పొరేషన్ తరహాలో ఆర్కియాలజీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అతిథిదేవోభవ నినాదంతో ముందుకెళ్తాం. 13 జిల్లాల్లోని పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తాం. ఏకగవాక్ష పద్ధతిలో అనుమతులిస్తాం. ఏపీ పర్యాటకానికి బ్రాండ్ అంబాసిడర్‌ను నియమిస్తాం. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే పర్యాటకులకు అన్ని విధాలుగా భద్రతకల్పిస్తాం. రేవ్ పార్టీలు, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం అని తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

తుని: తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు శ్రీకాకుళం జిల్లా వాసులు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఎన్నికవుతున్న తమ్మినేని సీతారామ్‌కు అభినందనలు తెలిపేందుకు శ్రీకాకుళం జిల్లా నుంచి రెండు బస్సులు, ఆరు కార్లలో వైకాపా నేతలు, అభిమానులు బుధవారం అర్ధరాత్రి అమరావతికి బయలుదేరారు. గురువారం తెల్లవారుజామున తుని పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే వైకాపా నేతలు ప్రయాణిస్తున్న స్కార్పియో వాహనం రోడ్డు పక్కన ఆగివున్న లారీని ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం ధర్మాపురానికి చెందిన పప్పల నారాయణమూర్తి (69), గోరింట గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ బీఎల్ నాయుడు (55) అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్‌ను తుని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## 12వ వార్డు ఆర్పీలతో కె కె రాజు సమీక్ష సమావేశం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపున చేపట్ట బోయే కార్యక్రమాలు అమలు గురించి వార్డుల వారీగా ఆర్పీలతో విశాఖ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాకు ఎందుకంత రాద్ధాంతం?

## స్పీకర్‌ను అగౌరవపరచడం బాధాకరం

## సభాపతి స్థానం తండ్రి స్థానం లాంటిది .. నగరి ఎమ్మెల్యే రోజా



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కొత్త స్పీకర్‌గా ఎన్నికైన తమ్మినేని సీతారామ్‌కు అభినందనలు తెలిపే వ్యవహారంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే రోజా సభలో మాట్లాడుతూ.. స్పీకర్‌గా ఎన్నికైనందుకు తమ్మినేని సీతారామ్‌కు అభినందనలు తెలిపారు. ఎక్కడైనా మంచి చెడుల గురించి మాట్లాడేటప్పుడు గతాన్ని ఉదాహరణగా తీసుకుంటామని.. సభలో కొందరు చెప్పిన మాటల విషయంలో తెదేపా ఎమ్మెల్యేలు ఎందుకంత రాద్ధాంతం చేస్తున్నారో తనకు అర్థంకావట్లేదన్నారు. స్పీకర్ కుర్చీని అవమానించడం, దాన్ని దుర్వినియోగ పరచడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఇదే మొదటిసారి కాదని, గతంలో కిరణ్‌కుమార్ రెడ్డి స్పీకర్‌గా ఉన్నప్పుడు కూడా ఆయనను అవమానపరిచిన విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. తమ్మినేనిని అగౌరవ పరిచిన తీరును సైతం ప్రజలు చూశారన్నారు. ఇది చాలా బాధాకరమని వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న తమ్మినేని స్పీకర్‌గా ఎన్నికైనందుకు అంతా సంతోషించాలి. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లావాసులు చాలా ఆనందపడాలి అని రోజా అన్నారు. కానీ తమ్మినేని సభాపతి అయినందుకు అచ్చెన్నాయుడికి సంతోషం కంటే కడుపుమంటే ఎక్కువగా ఉన్నట్టు ఆయన మాటల్లో కనబడుతోందని విమర్శించారు.

గతంలో కాల్‌మనీ వ్యవహారంలో తాను అసెంబ్లీలో వాయిదా తీర్మానం ఇచ్చిన వ్యవహారంలో స్పీకర్ స్థానాన్ని దుర్వినియోగం చేసి నిబంధన లకు విరుద్ధంగా తనను ఏడాది పాటు సస్పెండ్ చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. ఈ కేసులో సుప్రీంకోర్టు వరకూ వెళ్లి మధ్యంతర తీర్పుతో వస్తే కనీసం న్యాయస్థానం ఆదేశాలను గౌరవించలేదని, ... రానీయకుండా ... బయటకు పంపిన తెదేపా ఎమ్మెల్యేలు సభా సంప్రదాయాల గురించి మాట్లాడటమంటే.. దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయన్నారు. శాసనసభకు అంతా ఎన్నో ఆశలతో వస్తారని, వారి నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసి ఐదేళ్లలో మంచిపేరు తెచ్చుకోవాలని వస్తారన్నారు. గత ప్రభుత్వం అధికారం, అహంకారంతో ప్రవర్తించిందని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చున్న రెండో రోజుకే అంత అసహనం ఎందుకు? ఎంతో గౌరవంతో జగన్ అన్ని విషయాల్లో ఆచితూచి ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ సామాజిక న్యాయం చేస్తూ ముందుకెళ్తుంటే.. తెదేపా నేతలు ప్రతిదాన్ని రాజకీయం చేయడమెందుకని ప్రశ్నించారు. అనుభవం ఉందన్నారు. హుందాతనంతో వచ్చి స్పీకర్‌ను కూర్చోపెట్టొచ్చు కదా అని చంద్రబాబును ఉద్దేశించి రోజా వ్యాఖ్యానించారు. బీసీలకు పెద్దపీట వేస్తానని చెప్పిన సీఎం జగన్.. ఆ మాటను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. సభాపతి స్థానం తండ్రి స్థానం లాంటిదని.. అందరి పిల్లల్ని సమానంగా చూడాల్సిన బాధ్యత సభాపతిపైనే ఉంటుందన్నారు. ప్రజాసమస్యలపై మాట్లాడే అవకాశం అందరికీ ఇవ్వాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

## హుందాతనం హద్దులు చెరిపేశారు .. జేపీపై సోనియా మండిపాటు



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో విజయం కోసం అన్ని రకాల చాణక్యాలను బీజేపీ అనుసరించిందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, యూపీయే చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆరోపించారు. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి హుందాతనం సరిహద్దులన్నిటినీ బీజేపీ చెరిపేసిందన్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆమె తొలిసారి జరిగిన బహిరంగ సభలో ఈ ఆరోపణలు చేశారు.

తనను మరోసారి ఎన్నుకున్న ఉత్తర ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు చెప్పేందుకు నిర్వహించిన సభలో సోనియా గాంధీ మాట్లాడారు. ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అన్ని రకాల పద్ధతులను బీజేపీ ప్రయోగించిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో జరిగినది నైతికమో, అనైతికమో దేశ ప్రజలందరికీ తెలుసునన్నారు. మన ఎన్నికల ప్రక్రియపై కొద్ది సంవత్సరాలుగా చాలా అనుమానాలు వస్తున్నాయన్నారు.

# మహిళలు మెచ్చే అన్నిరకాల వస్త్రాలు

# అంబటి సిల్క్స్‌లో లభ్యం



విశాఖ సిటీ: ఆధునిక యుగంలో మహిళల హుందాతనానికి ప్రస్తుతం ఉన్న ఆధునికతకు తగ్గట్టుగా సరికొత్త వస్త్రాలను తమ అంబటి సిల్క్స్ షో రూమ్ లో అందుబాటులో ఉంచినట్లు షోరూమ్ అధినేత అంబటి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం విశాఖ విఐపి రోడ్డు లో అంబటి సిల్క్ షోరూం సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, కంకటాల సిల్క్స్ మల్లిక్ సతీమణి తదితరుల చేతుల మీదగా ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా షోరూమ్ అధినేత అంబటి రామకృష్ణ మాట్లాడుతూ మహిళలు మెచ్చే అన్ని రకాల డిజైనర్ల తమ షో రూమ్ లో అందుబాటులో ఉంచామన్నారు. 5 వేల రూపాయల నుంచి 25 వేలు దాటిన ఖర్చుతో కూడిన చక్కటి వస్త్రాలను అందిస్తున్నామన్నారు. నగర వాసులు అందరూ ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

కంచిపట్టు జరీ చీరలు తమ షో రూమ్ లో లభ్యం అవుతుంది అన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా సంస్థ యజమాని అంబటి రామకృష్ణను నగరానికి చెందిన ప్రముఖులు అభినందించారు. వీరు మామా వ్యాఖ్యా నంతో కార్య క్రమం ఉల్లాసంగా సాగింది.

## ఈఎస్ఐ లబ్ధిదారులకు శుభవార్త!

ఢిల్లీ: చిరుద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఆరోగ్య భరోసా కల్పించే కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐ) పరిధిలోకి వచ్చే ఉద్యోగుల సభ్యత్వ రుసుమును తగ్గించింది. ఈఎస్ఐ చట్టం కింద వారి నుంచి వసూలు చేస్తున్న మొత్తాన్ని 6.5 శాతం నుంచి 4 శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సాధారణంగా సభ్యత్వ రుసుములో కొంతభాగాన్ని ఉద్యోగి చెల్లిస్తే.. మిగతా మొత్తాన్ని యాజమాన్యం చెల్లిస్తుంది. ఈ లెక్కన ఉద్యోగి సభ్యత్వ వాటాను 1.74 నుంచి 0.75కి, యాజమాన్య వాటాను 4.75 నుంచి 3.25 శాతానికి తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. సవరించిన రుసుములు జులై 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది.

## ఏపీకి రూ.708కోట్లు విడుదలచేసిన కేంద్రం

ఢిల్లీ: ఉపాధిహామీ పథకానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన పెండింగ్ నిధుల్ని కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసింది.

రాష్ట్రంలో చేపట్టిన ఉపాధి హామీ పనులకు గాను రాష్ట్రానికి రావాల్సిన మొత్తం నిధుల్లో రూ.708 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు యూసీలను అందజేసింది. వీటి ప్రకారం ఏపీకి రావాల్సిన రూ.2500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

గత ఐదేళ్ల కాలంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వమే వినియోగించుకుంది.

## న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షార్పణం

ట్రెంట్‌బ్రిడ్జ్: ప్రపంచకప్‌లో భాగంగా భారత్-న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ వచ్చాయి. వరుణుడు చాలాసేపు దోబూచులాడాడు. మైదానం సిబ్బంది ఎన్నోసార్లు శ్రమించినా.. వరుణుడు పదేపదే ఆటంకం కలిగించడంతో ఇక మ్యాచ్ జరగడం కష్టమేనని భావించిన అంపైర్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పాయింట్ల పట్టికలో వరుసగా మూడు విజయాలతో అగ్రస్థానంలో కొనసాగుతున్న న్యూజిలాండ్‌కు.. తాజాగా మరో పాయింట్ వచ్చి చేరినట్లయింది. మరోవైపు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాపై విజయాలతో నాలుగు పాయింట్లతో ఉన్న భారత్ ఖాతాలోనూ మరో పాయింట్ వచ్చింది. ఫలితంగా ఐదు పాయింట్లతో భారత్ మూడో స్థానానికి చేరుకుంది. టోర్నీలో భాగంగా భారత్ తన తర్వాతి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది.

# కలాం కలల సాకారం...ఈ విద్యాప్రాకారం

విజయనగరం: ప్రపంచం ఒక కుగ్రామం అన్న శ్రీశ్రీ మాటకు, కలలు కనండి వాటిని నెరవేర్చేందుకు నడుం బిగించండి అన్న అబ్దుల్ కలాం పిలుపునకు అక్షర సత్యంగా నిలుస్తున్నాయి కొన్ని కళాశాలలు. అయితే వాటికి అకాడమిల ఎఫిలియేషన్ ఉంటేనే ఆ మార్గం సుగమం అవుతుంది. ఆ బాటలో నడుస్తోంది స్థానిక కలిమ్స్ ఐఐటి, మెడికల్ & అకాడమి నిర్వహణలో నూతనంగా ప్రారంభించిన కాలేజీ.. ఇంకా శైశవ దశలో ఉన్నప్పటికీ తమ ఆశయాలను నెరవేర్చుకునేందుకు నిరంతరం కృషి చేస్తున్నాది.

విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యను అందించేందుకు తక్కువ సమయంలో విద్యాబోధనని అందించాలని అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాది. గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ సాధారణంగా ఉంటాయి. కానీ, డిజిటల్ బోధన డాక్టరేట్ చదివిన వాళ్ళతో ఫేకల్టీ, తరగతికి కేవలం 30 మందికి మించని విద్యార్థుల సంఖ్య, ఏ.సి, మొదటి ఏడాది నుంచి జాతీయ స్థాయి ర్యాంకుల కోసం తగిన తర్ఫీదు ఇస్తున్నాది. భాషాబోధనలో కూడా కనీసం 20 ఏళ్ళ అనుభవం ఉన్న వారిని మాత్రమే నియమించుకుంది. పిల్లలకు క్రీడాస్థలి, ఇతర నైపుణ్యాలలో ప్రవేశం కల్పిస్తూ ప్రారంభమైంది. విద్యార్థులకు కూర్చునే బెంచీలు కూడా అధునాతన సౌకర్యవంతంగా అమర్చింది. ఈ విషయమై కళాశాలగా రూపుదిద్దుకుంటున్న క్రమంలో విజయభాను ప్రశ్నించగా విద్యార్థులకు కేవలం విద్య అందించడంతో మా బాధ్యత తీరిపోదు. వారిలో ఉన్న సృజనాత్మకతకు అవకాశం కల్పించాలని, నైతికతకు పెంపొందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. కేవలం విద్య ఒక్కటే కాదు వారిలో ఐఐటి, మెడికల్ జెఇఇ చదివే స్థాయికి వెళ్ళేసరికి వారిలో నిబిడీకృతమైన సృజన వెలికితీసి మన సూర్యుడులా వెలగాలంటే.... సూర్యుడిలా మండాలన్న జీవిత సత్యాన్ని తెలపాలన్నదే మా ధ్యేయం అన్నారు. నిరంతరం సి.సి కెమెరాల పర్యవేక్షణలో... ఎవరిలో ఏలోపం ఉన్నా వారిని సరిదిద్ది మంచి మార్గంలో పెట్టాలన్న లక్ష్యంతో ఈ కళాశాల (జూనియర్ కాలేజి)గా ప్రారంభించామని అన్నారు. అనుకున్న ధ్యేయం నెరవేరాలంటే కాలంతో పాటు పరిగెట్టడమే కాదు.. కొంతకాలం నిరీక్షణ కూడా ఉంటుందన్న తాత్వికత ఇక్కడ నిజమనిపిస్తుంది.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com